న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 17 | వెల : 4 | ఆదివారం 29 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

మౌనమునికి కన్నీటి వీడ్కోలు..

నిగమ్ బోధ్ ఘాట్‌లో ముగిసిన అంత్యక్రియలు

హైదరాబాద్: భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త, ఉన్నత విద్యావంతుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో శనివారం మధ్యాహ్నం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. సైనిక లాంఛనాలతో మౌనమునికి అంతిమ వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కాంగ్రెస్ అగ్రనాయకులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,

ప్రియాంక గాంధీ, ఢిల్లీ ఎల్జీ వీకే సక్సేనా, త్రివిధ దళాధిపతులు, విదేశీ ప్రతినిధులు సహా పలువురు నేతలు పాల్గొన్నారు. చివరి సారిగా ఆయన పార్థివదేహం వద్ద అంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. మన్మోహన్ సింగ్.. గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన వయసు 92. ఆర్థిక సంస్కరణల సూత్ర ధారి, యూపీఏ కూటమికి ప్రధానిగా 2004-14 మధ్య పని చేశారు. 1991లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు క్యాబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.మన్మోహన్ స్మారక స్థలం నిర్మించండి.. ప్రధాని మోదీకి ఖర్గే లేఖ మల్లికార్జున ఖర్గే కోరారు.

బడుగుల గళం పీజేఆర్

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి

/హైదరాబాద్,డిసెంబర్28: పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్య ల పరిష్కా రానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో

కేటీఆర్‌కు మరో షాక్

హైదరాబాద్: ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఈడీ నోటీసులు జారీ చేసింది. 7 జనవరి, 2025న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో తెలిపింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హెచ్ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి సైతం ఈడీ నోటీసులు అందచేసింది. వారిద్దరినీ జనవరి 2, 3 తేదీల్లో విచారణకు రావాలని చెప్పింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద వారిని ఈడీ విచారణ చేయనుంది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో వీరంతా పెమా నిబంధనలు

ఉల్లంఘించినట్లు ఈడీ ఇప్పటికే గుర్తించింది. ఎఫ్ఈవోకు నగదు బదిలీ తో పాటు ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే వారికి నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించింది.ఏసీబీ కౌంటర్ అఫి డవిట్..ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ కౌంటర్ అఫిడవిట్‌ను నిన్న(గురువారం) హైకోర్టు ముందుంచింది. ఈ సందర్భంగా మంత్రి హోదాలో కేటీఆర్ చేసిన తప్పులు, సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, ఆర్థిక శాఖను బేఖాతర్ చేసిన వైనాన్ని హైకోర్టు ముందుంచింది. విదేశీ కరెన్సీ సహా అనేక ఉల్లంఘనలకు కేటీఆర్ పాల్పడ్డారని తెలిపింది. సచివాలయ బిజినెస్ రూల్స్ 9, 11 ప్రకారం నిర్ణీత మొత్తం కన్నా ఎక్కువగా ఏ శాఖ అయినా ఖర్చు చేయాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపింది.

అక్రమ నిర్మాణాలపై హైడ్రా

కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు

హైదరాబాద్: కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు.నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను

ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. ఇవాళ(శనివారం) హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. లోపల.. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు.ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు.బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఒడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు తెలిపారు.

ఆ బిల్లులు విడుదల చేయాలి

రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం

సిద్దిపేట జిల్లా: మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీష్‌రావు విమర్శించారు. సిద్దిపేట నాసర్‌పురాలోని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ పాఠశాలలో ఇవాళ(శనివారం) విద్యార్థులకు హరీష్‌రావు దుప్పట్లు పంపిణీ

చేశారు. పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉన్న యూత్ , ఎన్. జి.ఓలు ఏదో ఒక స్కూల్‌ను దత్తత తీసుకుని సేవా చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ వరకు రేవంత్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. కాస్మొటిక్ చార్జీలు రూ. 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన..రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్దాలే చెబుతున్నారు..1వ తేదీన జీతాలు రావడం లేదు..10వ తేదీన మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులను సస్పెండ్ చేయడం కాదు..ముఖ్యమంత్రినే సస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలపై రివ్యూ చేసుకోవాలని హరీష్‌రావు హితవు పలికారు.అంతకుముందు.. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేద భవన్‌లో జరిగిన శ్రీ గోదాదేవి కళ్యాణం, శ్రీ సుదర్శన యాగంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. వికాస్ తరంగిణికి ప్రభుత్వం తెలిపారు.

మన్మోహన్‌కు నివాళి కోసం

అసెంబ్లీ భేటీ

● 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

/హైదరాబాద్,డిసెంబర్28: దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారం భం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకం గా కేంద్రం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

దల్లేవాల్‌కు వైద్య సాయం

అందకుండా అడ్డంకులు

న్యూఢిల్లీ,డిసెంబర్28: రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు

తెలంగాణ సిఫారసు లేఖలపై

ఇంకా నిర్ణయం తీసుకోలేదు

హైదరాబాద్: తెలంగాణ ప్రజాప్రతినిధుల నుంచి వచ్చే సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ నిర్ణయం తీసుకుందని నిన్నటి నుంచి పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నాయకుల విజ్ఞప్తి మేరకు వారానికి రెండు సార్లు సిఫారసు లేఖలను టీటీడీ అనుమతిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ పుకార్లు మాత్రమేనని టీటీడీ ఈవో శ్యామల రావు క్లారిటీ ఇచ్చారు.తెలంగాణకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలతో శ్రీవారి దర్శనానికి టీటీడీ అనుమతించిందనే వార్తలను ఈవో శ్యామల రావు ఖండించారు. ఈ అంశంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల చర్చ జరుగుతోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ఆ రైతులపై సుప్రీంకోర్టు ఆగ్రహం.. దలేవాల్‌ను ఆస్పత్రిలో చేర్చాలని ఆదేశం

హైదరాబాద్:పంజాబ్‌లో రైతు సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ గత నెల 26 నుంచి నిరాహారదీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దలేవాల్ ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. దాంతో ఆయనను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నాయకులు అడ్డుకుంటున్నారు. తమ డిమాండ్ల పరిష్కారంపై హామీ ఇచ్చిన తర్వాతనే దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించేందుకు అంగీకరిస్తామని పట్టుబడుతున్నారు.ఆరోగ్యం క్షీణించిన నేపథ్యంలో రైతు నేత దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రిలో చేరేందుకు ఒప్పించి, ఆస్పత్రికి తరలించాలని ఈ నెల 20న పంజాబ్ చీఫ్ సెక్రెటరీ, డీజీపీలను సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలను అమలు చేయడంలో వారు విఫలం కావడంతో వారికి వ్యతిరేకంగా కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది.దలేవాల్‌ను ఆస్పత్రికి తరలించకుండా ఇతర రైతు నేతలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దాంతో కోర్టు ఆ రైతు నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దలేవాల్ క్షేమం కోరేవారు ఆవిధంగా ప్రవర్తించరని వ్యాఖ్యానించింది. రైతు నేతలతో మాట్లాడి దలేవాల్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది.

ఏపీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. పండుగకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు

అమరావతి : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు ఏపీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ తెలిపింది. పండుగకు హైదరాబాద్ నుంచి ఏపీలోని సొంత గ్రామాలకు వెళ్లడానికి ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టింది.రెగ్యులర్‌గా నడిచే సర్వీసులతో పాటు 2,400 బస్సులను అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజన్ ఎల్. విజయలక్ష్మి తెలిపారు. ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధారణ చార్జీలతోనే ఈ బస్సులు బయలుదేరుతాయని తెలిపారు.ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ నుంచి లేదా అధీకృత టికెట్ బుకింగ్ ఏజెంట్ల నుంచి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఎంజీబీఎస్‌లో ప్రయాణికులు, బస్సుల రద్దీ దృష్ట్యా జనవరి 10 నుంచి 12 వరకు కర్నూలు, చిత్తూరు, నెల్లూరు. అనంతపురం, మాచర్ల, ఒంగోలు వైపు వెళ్లే రెగ్యులర్, ప్రత్యేక బస్సులను గౌలిగూడ సీబీఎస్ నుంచి నడుపుతారని తెలిపారు.

జమ్ము కశ్మీర్‌పై మంచు వర్షం.. ఆకట్టుకుంటున్న

హైదరాబాద్:జమ్ము కశ్మీర్‌లో భారీగా మంచు వర్షం కురుస్తోంది. శ్రీనగర్ దోడా, పుల్వామా, అనంత్‌నాగ్, బారాముల్లా, సోనమార్గ్, బంది పోర పూంచ్, రాజౌరి సహా అనేక ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతూనే ఉంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరి ంచుకు న్నాయి.జమ్ముకశ్మీర్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో నిరంతరంగా మంచు కురుస్తోంది. దీంతో రహదారులు, ఇళ్లు, భవనాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. చిన్నారులు, స్థానిక ప్రజలు, సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు. మంచు గడ్డలతో ఆటలు ఆడుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు.సాధారణంగా శీతాకాలంలో జమ్ముకశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. మంచు తెరల మాటు నుంచి కశ్మీర్ లోయలు, కొండల అందాలను వీక్షించేందుకు దేశ నలుమూలల నుంచేగాక, విదేశాల నుంచి కూడా పర్యాటకులు భారీగా తరలివస్తారు.

మంచు వర్షానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం ఆకట్టుకుంటున్నాయి.మరోవైపు భారీగా మంచు పడుతుండటంతో శ్రీనగర్ సహా ప్రధాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి చేరాయి. ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. దీంతో చలి తీవ్రతకు కశ్మీర్ ప్రజలు గజగజ వణుకుతున్నారు. చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. ప్రముఖ దాల్ సరస్సు సహా పలు నదులు గట్టకట్టుకుపోయాయి.

జోష్ నింపిన న్యూఇయర్.. సిమ్లా, మనాలికి పోటెత్తిన పర్యాటకులు.. హిల్ స్టేట్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్:2024 సంవత్సరం ముగింపునకు వచ్చేసింది. 2025 సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు అందరూ రెడీ అవుతున్నారు. అయితే, చాలా మంది వినూత్నంగా న్యూ ఇయర్‌ను సెలబ్రేట్ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. స్నేహితులు, కుటుంబీకులతో కలిసి పార్టీలు జరుపుకోవడంతోపాటు విహార యాత్రలకు తరలివెళ్తున్నారు. ఈ క్రమంలోనే హిల్ స్టేట్ హిమాచల్ ప్రదేశ్ పర్యాటకులతో కళకళలాడుతోంది.ప్రస్తుతం హిమాచల్‌లో భారీగా మంచు పడుతోంది. శుక్రవారం లాహౌల్ స్పితి, మనాలి ఎగువ ప్రాంతాల్లో భారీగా మంచు కురిసింది. సోలాంగ్ వ్యాలీ, రోహ్‌తంగ్‌పాస్, అటల్ టన్నెల్ ప్రాంతాలు మంచుతో పర్యాటకుల ఆహ్వానిస్తున్నాయి. న్యూఇయర్‌కి తోడు మంచు అందాలు పర్యాటకులను ఆహ్వాని స్తున్నాయి. దీంతో దేశంలోని వివిధ ప్రాం తాల నుంచి ప్రజలు కొండ ప్రాంతానికి పోటెత్తుతున్నారు. సిమ్లా, మనాలి, కసోల్ తదితర ప్రాంతాలు పర్యాటకులతో సంద డిగా మారాయి. మరోవైపు భారీగా వాహ నాలు రావడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంది

గత వారం రోజుల్లో 30 వేల మందికి పైగా ప్రజలు మనాలిని సందర్శించినట్లు అధికారులు తెలిపారు. దాదాపుగా 10 వేల వాహనాలు పట్టణంలోకి ప్రవేశించినట్లు పేర్కొన్నారు. న్యూఇయర్ వేడుకల కోసం సుమారుగా 20 వేల మందికిపైగా పర్యాటకులు హిల్ స్టేషన్‌ను సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం మనాలి సోలాంగ్ నాలా రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది.సోలాంగ్ వ్యాలీలో భారీగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. ఈ కారణంగా సుమారు 1,000 వాహనాలు అక్కడ చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఆయా వాహనాల్లో దాదాపు 5000 మంది పర్యాటకులు ఉన్నట్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పర్యాటకులను కులు పోలీసులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి.

వైఎస్సార్ జిల్లాలో విషాదం.. అప్పుల బాధతో రైతు కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య

అమరావతి : వైఎస్సార్ కడప జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని సింహాద్రిపురం మండలం దిద్దేకుంట గ్రామ ంలో ఒకే కుటుంబానికి నలుగురు ఆత్మ హత్య చేసుకోవడం కలకలం సృష్టిస్తోంది. అప్పుల బాధతో భార్య, ఇద్దరు పిల్లలతో రైతు నాగేంద్ర ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుల్లో భర్త నాగేంద్ర, భార్య వాణి, కుమారుడు భార్గవ్, కుమార్తె గాయత్రి ఉన్నారు.గత కొంతకాలంగా నాగేంద్ర సొంత పొలంతో పాటు కౌలుకు భూమి తీసుకుని సాగు చేస్తున్నాడు. రూ. 20 లక్షల అప్పులు తీర్చలేక సొంత పొలంలోనే బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటున్నాయా.. అయితే ఈ ఆహారాలను తినండి..!

హైదరాబాద్:నిత్యం చాలా మంది ప్రస్తుతం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. ఇవి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. పని ఒత్తిడి, ఉద్యోగ, వ్యాపార సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు.. ఇలా చాలా మందికి అనేక కారణాల వల్ల ఒత్తిడి ఉంటోంది. దీన్నుంచి బయట పడే మార్గం కూడా చాలా మందికి తెలియడం లేదు. అయితే ఒత్తిడి విపరీతంగా ఉన్నప్పుడు పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల దీని నుంచి బయట పడవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆహారాలను తింటే మన శరీరంలో హ్యాపీ హార్మోన్లు యాక్టివేట్ అవుతాయి. ఇవి మూడ్‌ను మారుస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన నుంచి విముక్తి లభిస్తుంది. మానసిక ప్రశాంతత పొందవచ్చు. మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. ఇక ఒత్తిడిని తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

ఆకుకూరలు..ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నవారు ఆకుకూరలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు ఆకుకూరలను తింటే ఒత్తిడి నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా పాలకూర వంటి ఆకుకూరల్లో విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. పాలకూరలో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. మన శరీరంలో తగినంతగా మెగ్నిషియం లేకపోతే ఆందోళన, కంగారు, ఒత్తిడి వస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. కనుక మెగ్నిషియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకుంటే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. తరచూ పాలకూరను ఆహారంలో భాగం చేసుకుంటే మెగ్నిషియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఒత్తిడి నుంచి బయట పడేస్తుంది. మనసుకు ప్రశాంతతను ఇస్తుంది.బ్రౌన్ రైస్..బ్రౌన్ రైస్, క్వినోవా, ఇతర తృణ ధాన్యాల్లో సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. అలాగే మూడ్‌ను మార్చడంలో సహాయ పడతాయి. దీంతో కోపం, విసుగు, ఆందోళన, ఒత్తిడి నుంచి బయట పడవచ్చు. అలాగే తాజా పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా మెగ్నిషియం అధికంగా ఉండే బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలను తినాల్సి ఉంటుంది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుంది.చేపలు..అవకాడోలను చాలా మంది చూసే ఉంటారు. ఇవి పండ్ల జాతికి చెందినవి. మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలో లభిస్తుంటాయి. అవకాడోలలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా వీటిల్లో ఫైబర్, పలు రకాల బి విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. దీంతో నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. సాల్మన్, సార్డైన్స్, మాకరెల్, ట్యూనా వంటి చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. వాపులను తగ్గిస్తాయి. మూడ్‌ను మారుస్తాయి. ఒత్తిడి నుంచి బయట పడేలా చేస్తాయి. కనుక ఈ ఆహారాలను తరచూ తింటుంటే ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు.

జంతు సంబంధ పాలను తాగలేరా..? అవి ఇష్టం లేదా..? అయితే వృక్ష సంబంధ పాలను తాగండి..!

హైదరాబాద్: పాలను తాగడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. పాలలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అందుకనే పాలను సంపూర్ణ పౌష్టికాహారంగా పిలుస్తారు. చిన్నారులకు పోషణ లభించాలంటే కచ్చితంగా పాలను తాగించాల్సి ఉంటుంది. దీంతో వారిలో ఎదుగుదల సరిగ్గా ఉంటుంది. ఇక పెద్దలు కూడా కొవ్వు తీసిన పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పాలలో లాక్టోజ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది అందరికీ పడదు. అందువల్ల పాలను తాగితే కొందరికి పడవు. అలర్జీలు వస్తాయి. అయితే అలాంటి వారు వృక్ష సంబంధ పదార్థాలతో తయారు చేసిన పాలను తాగవచ్చు. సాధారణ పాలకు ప్రత్యామ్నాయంగా ఇవి పనిచేస్తాయి. సాధారణ పాలలో ఉండే పోషకాలు అన్నీ ఈ పాలలోనూ ఉంటాయి. ముఖ్యంగా వృక్ష సంబంధ పాలలో లాక్టోజ్ ఉండదు. ఫలితంగా ఈ పాలను ఎవరైనా తాగవచ్చు. పాలు అంటే అలర్జీ ఉన్నవారు వృక్ష సంబంధమైన పాలను తాగుతుంటే పోషకాలను పొందవచ్చు. అలర్జీలు రావు. వృక్ష సంబంధమైన పాలలో పలు రకాలు కూడా ఉన్నాయి.

బాదంపాలు..వృక్ష సంబంధమైన పాల విషయానికి వస్తే బాదంపాలను మొదటి స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మార్కెట్‌లో మనకు బాదంపాలు లభిస్తాయి. కానీ వీటిలో చక్కెర అధికంగా ఉంటుంది. కనుక బాదంపాలను మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసి తాగవచ్చు. సాధారణ పాలు అంటే ఇష్టం లేని వారు లేదా ఆ పాలు పడని వారు బాదంపాలను తాగవచ్చు. బాదంపప్పులను నీటిలో నానబెట్టి పొట్టు తీసి వాటిలో నీళ్లు పోసి మిక్సీ పట్టాలి. అనంతరం వడకట్టాలి. దీంతో బాదంపాలు రెడీ అవుతాయి. ఈ పాలలో అవసరం అనుకుంటే కాస్త తేనె వేసి తాగవచ్చు. బాదంపప్పులో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ, మెగ్నిషియంతోపాటు ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అందువల్ల బాదంపాలను తాగితే మనకు ఎంతగానో మేలు జరుగుతుంది.సోయాబీన్స్ పాలు..సోయాబీన్స్‌తోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. సోయాపాలు కూడా మనకు మార్కెట్‌లో లభిస్తాయి. కానీ వీటిని కూడా ఇంట్లోనే తయారు చేసి తాగితే మంచిది. ఈ పాలలో ప్రోటీన్లు, ఐరన్, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందిస్తాయి. శరీరాన్ని శక్తివంతంగా మారుస్తాయి. ఈ పాలను మనం వంటల్లో కూడా ఉపయోగించవచ్చు. అలాగే కొబ్బరితో పాలను తయారు చేసి కూడా తాగవచ్చు. ఇందుకు గాను పచ్చి కొబ్బరిని ఉపయోగించాల్సి ఉంటుంది. కొబ్బరిలో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పొటాషియం, మాంగనీస్ ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి.ఓట్స్ పాలు..గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో, హార్ట్ ఎటాక్ రాకుండా చూడడంలో ఓట్స్ ఎంతగానో సహాయ పడతాయి. అయితే వీటితోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఓట్స్‌లోనూ అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా అనేక బి విటమిన్లతోపాటు ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఓట్స్‌ను తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. ఇక జీడిపప్పుతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. ఈ పాలలో జింక్, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. ఈ పాలను సూప్‌లు, స్మూతీలు, కాఫీలో కూడా ఉపయోగించవచ్చు. అలాగే బియ్యంతోనూ పాలను తయారు చేసి తాగవచ్చు. వీటిల్లో పిండి పదార్థాలు, పలు రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇలా జంతువులు పాలు పడని వారు లేదా ఆ పాలు అంటే ఇష్టం లేని వారు వృక్ష సంబంధ పదార్థాలతో చేసిన పాలను ప్రత్యామ్నాయంగా తాగవచ్చు. ఈ పాలతోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ఇదో రకం మాయ ధాన్యం కొనుగోలులో మిల్లర్ల దందా

హైదరాబాద్:గత ప్రభుత్వంలో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది.ఏపీలో రేషన్ బియ్యం కొనుగోళ్లు, విదేశాలకు ఎగుమతి చేయడంలో పేరుమోసిన మిల్లర్లు.. ఇప్పుడు కొత్తరకం దందాకు తెరలేపినట్లు ప్రభుత్వం గుర్తించింది. గతంలో ఎన్నడూ లేనట్లు ధాన్యం విక్రయించిన 24 గంటల్లో రైతులకు డబ్బు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మిల్లర్లకు వరంగా మారిందని అంటున్నారు. రైతులకు ఠంచనుగా డబ్బు అందుతుండంతో.. కొంతమంది మిల్లర్లు తమ తెలివితేటలతో జేబులో పైసా తీయకుండా ప్రభుత్వ డబ్బుతో వ్యాపారం చేస్తూ కోట్లు సంపాది స్తున్నారు.ఏపీలో ధాన్యం కొనుగోలుపై చంద్రబాబు ప్రభుత్వం చాలా పకడ్బందీ చర్యలు తీసుకుంది. గత ప్రభుత్వంలో ధాన్యం రైతులకు సక్రమంగా డబ్బు చెల్లించే విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. సకాలంలో ధాన్యం డబ్బులు అందక రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమయ్యేది. ఇలాంటి పరిస్థితి కూటమి ప్రభుత్వంలో తలెత్తకూడదని సీఎం చంద్రబాబు భావించారు. ధాన్యం సేకరణకు నిధులు అందుబాటులో ఉంచారు.దీంతో రెండు నెలల కాలంలో 24,25,204 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందుకోసం రూ.5,584 కోట్లు చెల్లించారు. ఇంటి నుంచి మిల్లుకు ధాన్యం చేరిన గంటల వ్యవధిలోనే డబ్బు పడిపోతుండటంతో రైతులు కూడా దళారులను కాదని ప్రభుత్వానికే నేరుగా విక్రయిస్తున్నారు. అయితే కొంతమంది మిల్లర్లు తమ మాయాజాలంతో ధాన్యం డబ్బును కొట్టేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గంటల వ్యవధిలో డబ్బు వచ్చిపడుతుండటంతో చాలా మంది మిల్లర్లు కొద్దిమంది దళారులతో కుమ్మక్కై ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ధాన్యం సేకరించకుండానే రైతుల పేర్లను నమోదు చేస్తూ వారి నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు లెక్కలు చూపుతూ ప్రభుత్వం నుంచి డబ్బు కొట్టేస్తున్నారు. ఈ డబ్బుతో పక్క రాష్ట్రాల నుంచి ధాన్యం కొంటూ ప్రభుత్వానికి లెవీ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఎక్కువగా ఈ దందా కనిపిస్తోంది.ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలకు ఒడిశాతో సరిహద్దు ఉంది. ఈ మూడు జిల్లా లకు చెందిన చాలా రైసుమిల్లులు రాజకీయ నాయకుల చేతిలో ఉన్నాయి. వీరు తమ పలుకుబడితో ధాన్యం సేకరించకుండానే రైతుల నుంచి తమ మిల్లుకు ధాన్యం వచ్చాయని తప్పుడు లెక్కలు చూపుతున్నారు. దీనివల్ల వ్యాపారులు, దళారుల అకౌం ట్లలో డబ్బు పడుతోంది. ప్రభుత్వం క్వింటాకు రూ.2360 చెల్లి స్తోంది. ధాన్యం అమ్మిన వెంటనే రూ.2300 చెల్లిస్తుంది. రూ.60 ట్రాన్స్ పోర్టు చార్జిల కింద కొద్ది రోజుల తర్వాత చెల్లిస్తారు. అయితే ఈ క్రాప్ కింద నమోదైన రైతులకే ఈ డబ్బు అందుతుంది.వాస్తవానికి రాష్ట్రంలో చాలా మంది రైతులు డి.పట్టా భూములు, కౌలుకు తీసుకున్న పొలాల్లో ధాన్యం పండిస్తున్నారు. డి.పట్టా భూములకు ఈ.క్రాప్ అమలు చేయడం లేదు. అదేవిధంగా కౌలు భూముల్లో పండించిన ధాన్యం డబ్బులు రైతు అకౌంటుకి చెల్లిస్తారు. దీంతో కౌలు రైతులు భయపడి ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయి స్తున్నారు. ఇలా లక్షల మంది రైతులు తప్పనిసరిగా ప్రైవేటు వ్యాపారులు, దళారులు, మిల్లర్లనే ఆశ్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది మిల్లర్లకు వరంగా మారుతోంది. ప్రతి ఏడాది మిల్లర్లు ఎంత మొత్తం లెవీ ఇచ్చేది ప్రభుత్వంతో ముందుగా ఒప్పందం చేసుకుంటారు.ఆ మేరకు ప్రభుత్వం రైతుల నుంచి చెల్లించిన ధాన్యంతోపాటు తరలిస్తారు.

వేగంగా వెళ్తున్న కారు బానెట్‌పై బాలుడు.. తర్వాత ఏం జరిగిందంటే?

జైపూర్: వేగంగా వెళ్తున్న కారు బానెట్‌పై బాలుడు కూర్చొన్నాడు. ఇన్‌స్టాగ్రామ్ రీల్ కోసం వీడియో తీశారు. ఆ చిన్నారికి ప్రమాదం కలిగేలా వ్యవహరించిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. స్పందించిన పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజస్థాన్‌లోని ఝలావర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జాతీయ రహదారి 52లోని గుర్జార్ కా ధాబా ప్రాంతంలో ఒక కారు వేగంగా వెళ్తున్నది. కారు ముందున్న బానెట్‌పై పదేళ్ల వయస్సున్న బాలుడు కూర్చొన్నాడు. ఇన్‌స్టాగ్రామ్ రీల్ కోసం వీడియో తీశారు.కాగా, మరో కారులో ప్రయాణించిన వ్యక్తి దీనిని రికార్డ్ చేశాడు. ఈ నేపథ్యంలో ఆ బాలుడికి ప్రమాదం కలిగించేలా ఉన్న రీల్ స్టంట్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీనిపై నెటిజన్లు తీవ్రంగా మండిపడ్డారు. దీంతో ఝలావర్ పోలీసులు స్పందించారు. సుమోటోగా కేసు నమోదు చేశారు. కారు నంబర్ ప్లేట్ ఆధారంగా యజమానిని గుర్తించి దిగారు.

రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగార్స్ కి కౌన్సిలింగ్ నిర్వహించిన డిసిపి ఏ భాస్కర్ ఐపీయస్

పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -28 (న్యూస్ 9): పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు.....డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో ఏలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పలకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దని ముందస్తు చర్యల్లో భాగంగా మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్ మరియు ట్రబుల్ మాంగర్స్ పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి ఏ భాస్కర్ ఐపీయస్ మాట్లాడుతూ...ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవడం కోసం, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మీ వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా మీరు మీ కుటుంబ సమేతంగా తమ తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని షీటర్స్, ట్రబుల్ మంగర్ లను, వేడుకల వేళ మద్యం సేవించి నిర్లక్ష్యంగా మద్యం మత్తులో వేగంగా వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం, దాడులకు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసేలా వ్యవహారిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల పోలీస్ స్టేషన్ సందర్శించిన మంచిర్యాల డీసీపీ

ప్రశాంతమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు జరుపు కోవాలి డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్

పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ -28 (న్యూస్ 9): రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి డిసెంబర్ 31%ర్% రాత్రి ఎలాంటి ఇబ్బందికరమైన సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడం కోసం ముందస్తు చర్యల్లో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను మరియు ప్రధాన కూడలల్లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, ఆకస్మిక వాహన తనిఖీలు మరియు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సాయంత్రం సమయం నుండి విసేబుల్ పోలీసింగ్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను నూతన సంవత్సర వేడుకల కోసం బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని పిల్లలను బయటకు వెళ్లకుండా శ్రద్ధ వహించి వారిని పర్యవేక్షించి కుటుంబ సమేతంగా ఇంట్లోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోనెల చూడాలని డిసిపి సూచించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారి భూములలో ఎసంగి పంటలు సాగు చేయరాదు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మంథని/పెద్దపల్లి చేరాలరవీందర్, డిసెంబర్-28: (న్యూస్ 9): వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేసి జాతీయ రహదారి ఆథారిటికి అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

శనివారం మంథని మండలంలోని కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించామని, పనులను ప్రారంభించిందని, భూములలో ట్రెంచ్ పనులను సకాలంలో పూర్తి చేసి, జాతీయ రహదారి నిర్మాణ పనులు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.జాతీయ రహదారి కింద సేకరించిన భూములలో ఎసంగి పంటలు సాగు చేయరాదని రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని తహసిల్దార్ రాజయ్య, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బోట్ల ఆంజనేయులు నియామకం

మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -28 (న్యూస్ 9): మంథని సీనియర్ , జూనియర్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా న్యాయవాది శ్రీ బొట్ల ఆంజనేయులు ను నియమించినట్లు తెలంగాణ లా సెక్రటరీ గవర్నమెంట్ లీగల్ లెజిస్లేటివ్ అఫైర్స్ జస్టిస్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ , నియామక ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ నుంచి వెలువడ్డాయి. ఈ సందర్భంగా న్యాయవాది శ్రీ బోట్ల ఆంజనేయులు మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు కు , బార్ అసోసియేషన్ అధ్యక్షులకు,కార్యవర్గ సభ్యులకు , తోటి న్యాయవాదులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బస్సు డిపో ఏర్పాటుకు అధికారులతో సమావేశం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని / పెద్దపల్లి చేరాల రవీందర్ నేత ,డిసెంబర్-28 (న్యూస్ 9): పెద్దపల్లి లో బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 10 లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్ .గిరీష్ బాబు, డిఇఓ మాధవి, సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లనుఅధికారులతో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ జిల్లా...గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44 పరిధిలోని కడిపికొండ ఇందిరమ్మ కాలనీ రాజీవ్ గృహ కల్ప లో గత 2005 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చిన ఇళ్లను అప్పటి నుంచి మరలా ఏర్పడిన ఏ ప్రభుత్వాలు కూడా ఆ ఇళ్ల బాగోగులనూ పట్టించుకున్న పాపాన పోలేదు గత అసెంబ్లీ ఎన్నికలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం నేడు గౌరవ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య , నగర కమిషనర్ అశ్విని తానాజి వాకడే, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గార్లతో కలిసి బ్లాక్ ఉన్న వారినీ అడిగి వారి సమస్యలు తెలుసుకొని దిన వ్యవస్థలో ఉన్న బిల్డింగ్ పై వాటర్ లీకేజీ నీ పరిశీలించి అలాగే డ్రైనేజీ వ్యవస్థను అధికారులతో కలిసి పర్యవేక్షించి త్వరితగత సమ్యసలు పూర్తి చేసే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం కలెక్టర్, కమిషనర్ మేయర్ గార్ల సానుకూలంగా స్పందించి త్వరితీగతన పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామన్నారు...అనంతరం ఇల్లు లేని నిరుపేదల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం త్వరలోనే ఇల్లు నిరుపేదలకు ఇల్లు కట్టించేందుకు ఐదు లక్షల రూపాయలు సహాయం చెయ్యబోతుందన్నారు కావున ఎవరూ ప్రతిపక్షాలు మాటలను నమ్మి అపోలోకి పోయి మోసపోవద్దని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుందన్నారు...

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు కాలనీ ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు....

ముత్యాల రక్షిత అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఈ విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 వేలు నగదు బహుమతి

హనుమకొండ జిల్లా... తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళా శాల లో ఇంటర్మీడియట్ ఎంపిసి గ్రూప్ పూర్తి చేసి 990 మార్కులు సాధించిన ముత్యాల రక్షిత అత్యుత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన ఈ విద్యార్థినికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 వేలు నగదు బహుమతిని ప్రకటించగా నేడు ఈ పారితోషకాన్ని రక్షిత కి అందజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం విద్యార్థి రక్షితకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.... ప్రస్తుతం రక్షిత ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ అనే కోర్సు ఇంజనీరింగ్ లో చేస్తున్నది. గౌరవ సిఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఉత్తమ ఫలితాలు సాధించిన నిరుపేద విద్యార్థులకు సహాయం అందించి సహకరిస్తున్నందుకు ప్రజా ప్రభుత్వనికి ఎమ్మెల్యే నాగరాజు గారు కృతజ్ఞతలు తెలియజేశారు..అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:- విద్యార్థుల ప్రతిభకి మన ప్రభుత్వం వారు ఇస్తున్న ప్రోత్సాహంతో అందరు ఉన్నత చదువులు చదివి వారి భవిష్యత్తుని బంగారు బాటలో నడిపించుకుంటారని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.అలాగే రక్షిత తల్లితండ్రులను,పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసారు...ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, జూనియర్ లెక్చరర్లు మల్లారెడ్డి, మాలిక, జ్యోతి సిబ్బందిని తదితరులు పాల్గొన్నారు....

నిశ్చితార్థ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

జనగామ జిల్లా... జనగామ జిల్లా కేంద్రం లోని యం.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు ప్రముఖ సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. మహమ్మద్ యాకూబీ - చోటు దంపతుల కుమారుడు అకీమ్ - రహీన్ ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....

వికలాంగుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్....

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జిల్లా... గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధి లోని పైడిపల్లి గ్రామ శివారు లో వికలాంగుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలు అన్యాక్రాంతం అవుతున్నాయని వికలాంగులు వినతి పత్రం అందించగా త్వరలోనే మీ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం నేడు గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి గారితో కలిసి ఇళ్లను పరిశీలించి అంతర్గతంగా ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మొదటిగా డబుల్ బెడ్ రూమ్స్ వికలాంగులకు ఇచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ గారిని కోరిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...అనంతరం కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వికలాంగుల కోసం నిర్మించిన ఇళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితిగతన అన్ని పనులు పూర్తి చేయించి అందించే విధంగా కృషి చేస్తానన్నారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం

పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మరియు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ తేజ, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కెఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం ప్రకటించి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడంలో మన్మోహన్ సింగ్ గారు కీలకపాత్రను పోషించారని ఆయన అన్నారు.2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా అయిన నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు భారతదేశ అత్యధిక %+ఙా% వృద్ధికి దోహద పడిందని గుర్తు చేశారు. దేశ పురోగతికి ఆయన చేసిన సేవలను భారత ప్రభుత్వం గుర్తించి 1987 లో పద్మభూషణ్ అదేవిధంగా1993 లో యూరో మనీ ద్వారా ఆర్థిక మంత్రి ఆది ఇయర్ గా సత్కరించిందని అన్నారు. ఇటీవల కాలంలో భారతదేశం-యూకే సంబంధాలకు ఆయన చేసిన కృషికి లండన్ లోని ఈ ఇండియా- యు కె అచివర్స్ అనర్స్ ద్వారా లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డును ప్రకటించి ఆయనను సత్కరించిందని గుర్తు చేశారు. భారత దేశ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత అతని దూరదృష్టి ఆయనలోని నాయకత్వ లక్షణాలు తరతరాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామ్ చందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్ ,యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, దేవరాజ్, పెద్ద తండా యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లూనావత్ నరేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సూరయ్య, చింతకుంట్ల మల్లికార్జున్, వర్ధినేని పాపారావు నూనె మణికంఠ, వంగ సాయి, జంగ సాంబయ్య ,రంజిత్ ,లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్,ఐనవోలు మరియు ఖిలా వరంగల్ ఎమ్మార్వోలను ఘనంగా సన్మానించిన. పూర్వ విఆర్వోల వరంగల్ జిల్లా కమిటీ..అధ్యక్షుడు చాగంటి వేణు వెల్లడించారు

వరంగల్,ఐనవోలు ఎమ్మార్వోలు మహ్మద్ ఇక్బాల్, విక్రమ్ కుమార్ లను వరంగల్ ఎమ్మార్వో కార్యాలయంలో మరియు ఖిలా వరంగల్ తసిల్దార్ బండి నాగేశ్వరరావు గారిని కూడా పూర్వ విఆర్వోల వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వ విఆర్వోల వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు సిహెచ్. వేణు మాట్లాడుతూ గత బిఆరెస్ ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను రద్దు చేశారని ప్రస్తుతతెల ంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంతో చర్చలు జరిపి పూర్వ విఆర్వోలను అందరిని తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ లోకి తీసుకునేందుకు విశేష కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారి ఆధ్వర్యంలో టీజీటిఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వరంగల్ ఎమ్మార్వో మహ్మద్ ఇక్బాల్,ఐనవోలు ఎమ్మార్వో విక్రమ్ కుమార్%-%లను ఘనంగా సన్మాని ంచినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విఆర్వోల వరంగల్ జిల్లా కమిటీ జనరల్ సెక్రటరీ హరిప్రసాద్, రాష్ట్ర నాయకులు బోల్ల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గోపీసింగ్, కోశాధికారి.శ్రావణ్, సభ్యులు రాంప్రసాద్, మహేందర్,గద్దల రాజు,రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 1 నుంచి కొత్త రూల్స్

- అమెజాన్ ప్రైమ్ డివైజ్‌ల వాడకంపై పరిమితులను విధించనుంది. - పాత వెర్షన్ మొబైల్ ఫోన్లలో వాట్సాప్ పని చేయదు.- కార్ల ధరలు 3 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.
- పర్యాటకులు ఏ దేశం నుంచి అయినా థాయిలాండ్ వీసా వెబ్‌సైట్ ద్వారా ఈ-వీసా కోసం అప్లై చేసుకోవచ్చు.- అమెరికా హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌లో పెద్ద మార్పులు జరగనున్నాయి.
- డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగే ఛాన్సుంది.
- యూపీఐ 123 పే లిమిట్ రూ.5 నుంచి రూ.10 వేలకు పొడగింపు

మరోమారు పులి సంచారం

వరంగల్ : నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులోని ఒగ్రి నర్సయ్యపల్లిలో ఉదయం మరోమారు పులి సంచారం కలకలం రేపింది. మొక్కజొన్న చేనులో ఓ మహిళకు కనిపించిన పులి, భయంతో కేకలు వేస్తూ రైతులు పరుగులు తీశారు. పులి కోసం ఫారెస్టు అధికారి రవికిరణ్, నల్లబెల్లి ఎస్సై గోవర్ధన్ తో పాటు సిబ్బంది వెతుకులాట ప్రారంభించారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ఓయో బుకింగ్స్ లోనే కాదు.. కండోమ్ ఆర్డర్స్ లోనూ హైదరాబాద్ టాప్!

హైదరాబాద్:ఈ క్రమంలో ఈ ఏడాది హైదరాబాద్ లో డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ ఓ ప్రకటన విడుదల చేసింది.

గత ఏడాది డిసెంబర్ 30, 31 తేదీల్లో ఏకంగా 2.3 లక్షల ఓయో రూమ్స్ బుక్ అయ్యాయని.. అందులో హైదరాబాద్ వాటా పీక్స్ అని.. గత ఏడాదితో పోలిస్తే ఈ రూమ్ బుకింగ్స్ 37 శాతం పెరిగాయని 2024 జనవరిలో నివేదికలు తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఏడాది హైదరాబాద్ లో డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ స్విగ్గీ ఇన్ స్టా మార్ట్ ఓ ప్రకటన విడుదల చేసింది.

అవును... ప్రస్తుతం మెట్రోపాలిటన్ సిటీల నుంచి గ్రామస్థాయి వరకూ ఆన్ లైన్ మార్కెట్ స్థాయి విపరీతంగా పెరిగిందని అంటున్నారు. కురగాయల నుంచి టీవీలు, ఫ్రిడ్జ్ ల వరకూ అన్నీ ఆన్ లైన్ లోనే ఆర్డర్ వేస్తున్నారు. పని ఒత్తిడి, ట్రాఫిక్ సమస్యలు మొదలైన కారణాలతో బయటకు వెళ్లలేని వారికి ఆన్ లైన్ షాపింగ్ బెస్ట్ ఆప్షన్ గా మారిందని అంటున్నారు.ఈ నేపథ్యంలో హైదరబాద్ లో స్విగ్గీ రికార్డ్ స్థాయిలో డెలివరీలు చేసినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... హైదరాబాద్

లో ఈ ఏడాది డెలివరీ చేసిన వస్తువుల వివరాలు వెల్లడిస్తూ కంపెనీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో భాగంగా.. పలు వస్తువులు సరికొత్త రికార్డులు సృష్టిస్తూ ఆర్డర్స్ వచ్చినట్లు కంపెనీ పేర్కొంది.

వీటిలో వెజిటబుల్స్, ఐస్ క్రీమ్స్, చిప్స్, మ్యాగీ, పాల ప్యాకెట్లతో పాటు కండోమ్స్ ఎక్కువగా ఆర్డర్స్ వచ్చినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా... 2024లో గరిష్టంగా సుమారు 2 కోట్ల చిప్స్ ప్యాకెట్ల ఆర్డర్లు చేసినట్లు కంపెనీ తెలిపింది. ఇదే సమయంలో... 19 లక్షలకు పైగా పాల ప్యాకెట్లకు సంబంధించిన ఆర్డర్స్ వచ్చినట్లు వెల్లడించింది.అదే విధంగా.. బ్రెడ్స్, ఎగ్స్ కోసం సుమారు రూ.1.54 కోట్ల విలువైన ఆర్డర్స్ స్వీకరించినట్లు చెప్పిన కంపెనీ.. లోదుస్తుల కోసం 18,000 ఆర్డలు వచ్చినట్లు తెలిపింది. ఇదే సమయంలో.. సుమారు కండోమ్స్ కోసం సుమారు 2 లక్షల ఆర్డర్లను స్విగ్గీ తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇదే ఫ్లో కంటిన్యూ చేస్తూ అన్నట్లు మ్యాగీ ప్యాకెట్లకు సంబంధించిన ఆర్డర్లు 25 లక్షలు వచ్చినట్లు తెలిపారు.ఇక టూత్ బ్రష్ లు, ఐస్ క్రీమ్ లు, బ్యూటీ ప్రొడక్ట్స్ విషయంలోనూ హైదరాబాదీలు భారీ సంఖ్యలో ఆర్డర్స్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... రూ.2.3 కోట్లకు పైగా టూత్ బ్రష్ ల కోసం ఖర్చు చేయగా.. హైదరాబాదీలు ఐస్ క్రీమ్ ల కే సుమారు రూ.31 కోట్లు ఖర్చు పెట్టారని అంటున్నారు.ఇక ప్రధానంగా... రూ.15 కోట్ల విలువ చేసే బ్యూటీ ప్రోడక్ట్స్ కొనుగోలు చేసినట్లు కంపెనీ పేర్కొనగా.. హైదరాబాదీలు ఆర్డర్ చేసిన కూరగాయల్లో టమోటాలు, ఉల్లిపాయలు, కొత్తిమీర, పచ్చిమిర్చి ఉన్నట్లు తెలిపింది.

ఒక్కడే.. ఏడాదిలో 1377 రెస్టారెంట్లలో ఆర్డర్ పెట్టాడట

హైదరాబాద్:ఏడాది చివరకు వచ్చేసింది. మరో మూడు రోజుల తర్వాత కొత్త సంవత్సరం వచ్చేయనుంది. దీంతో.. ఈ ఏడాది మొత్తం జరిగిన విశేషాలతో పలు సంస్థలు వార్షిక భేటీలు నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు చెప్పేది ఆ కోవలోకే వస్తుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన వార్షిక రిపోర్టును విడుదల చేసింది. అందులో ఇద్దరు కస్టమర్ల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. దీనికి కారణం.. వారిద్దరు రోటీన్ కు భిన్నంగా ఆర్డర్లు ఇవ్వటమే. వీరిద్దరి గురించి తెలిసిన తర్వాత మాత్రం.. ఆశ్చర్యంతో అవాక్కు అవ్వాల్సిందే. అంత భిన్నంగా వీరి ఆర్డర్లు ఉండటమే దీనికి కారణం.ఒక వ్యక్తి ఏడాది మొత్తంలో 1377 వేర్వేరు రెస్టారెంట్లలో ఫుడ్ ను ఆర్డర్ చేశాడట. అంటే.. రోజుకు నాలుగు వేర్వేరు రెస్టారెంట్లలో ఫుడ్ ను ట్రై చేసినట్లుగా చెప్పాలి. ఈ ఫుడీ ఎక్కడి వాడు? అన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. రైళ్లలో ఫుడ్ డెలివరీకి సంబంధించి జొమాటో – ఐఆర్ సీటీసీ మధ్య కుదిరిన ఒప్పందం తెలిసిందే. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకున్న ఒకరు చేసిన భారీ ఆర్డర్ ను తన వార్షిక నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. అందులో ఒక వ్యక్తి మంచూరియా కాంబో ప్లేట్స్ ఆర్డర్ పెట్టాడట. అదెంత భారీ అంటే.. తాను ప్రయాణిస్తున్న మొత్తం బోగీకి పంచి పెట్టాడట.అయితే.. ఆ వ్యక్తి ఎవరు? ఏ తేదీన ఆర్డర్ బుక్ చేశాడు? ఎక్కడ ఈ ఆర్డర్ బుక్ చేశాడు? అన్న వివరాల్ని వెల్లడించలేదు. జొమాటో కు చెందిన క్విక్ కామర్స్ విభాగమైన బ్లింకిట్ కు సంబంధించిన డేటాను తన వార్షిక రిపోర్టులో పొందుపరుస్తూ విడుదల చేశారు. బ్లింకిట్ ద్వారా దేశ వ్యాప్తంగా 1.7 లక్షల మ్యాగీ పాకెట్లను డెలివరీ చేశామని.. ఏకంగా కోటి కోకాకోలా బాటిల్స్ ను డెలివరీ చేసినట్లుగా పేర్కొంది.

అంతేకాదు.. ఒక వ్యక్తి ఏడాది మొత్తంలో 1203 స్ప్రైట్ బాటిళ్లనను ఆర్డర్ పెట్టినట్లుగా పేర్కొంది.ఇక.. ఫాదర్స్ డే రోజున అత్యధికంగా టేబుళ్లు బుక్ అయినట్లుగా జొమాటో తెలిపింది. అత్యధికంగా 1.25 కోట్ల టేబుళ్లు బుక్ అయ్యాయని.. ఆ రోజును కుటుంబ సమేతంగా గడిపేందుకు 84 ,866 రిజర్వేషన్లు బుక్ చేసినట్లుగా పేర్కొంది. అత్యధికంగా బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తి గార్డెన్ సిటీలోని ఒక రెస్టారెంట్ కు వెళ్లి ఏకంగా రూ.5.13 లక్షల బిల్ చెల్లించినట్లుగా జొమాటో తెలిపింది. డైనింగ్ సేవల్లో సింగిల్ బిల్ ఇంత భారీగా ఉండటం ఇదే తొలిసారిగా తన నివేదికలో వెల్లడించింది.

10 లక్షల వీసాలు.. అమెరికా కాన్సులేట్ సరికొత్త రికార్డు

హైదరాబాద్:గత ఏడాది మాదిరి ఈ ఏడాది కూడా పది లక్షల వీసాల జారీలో అమెరికా కొత్త రికార్డును క్రియేట్ చేసింది. వరుసగా రెండో ఏడాది ఇదే తీరును ప్రదర్శించింది. భారతీయులకు రికార్డు స్థాయిలో 10 లక్షలకు పైగా వలసేతర వీసాలను మంజూరు చేసినట్లుగా పేర్కొంది. నాన్ ఇమిగ్రెంట్ వీసాల జారీ విషయంలో అమెరికా కమిట్ మెంట్ తో పని చేస్తున్నట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది జారీ చేసిన అమెరికా వీసాల్లో రికార్డు స్థాయిలో టూరిస్టు వీసాలు ఉన్నట్లుగా వెల్లడించింది.విద్య.. వ్యాపారం.. పర్యాటకంకోసం అమెరికాకు వచ్చే భారతీయుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోందని పేర్కొన్న కాన్సులేట్.. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదు రెట్లు పెరిగినట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు దాదాపు 20 లక్షల మంది భారతీయులు అమెరికా ప్రయాణాలు చేశారని.. 2023తో పోలిస్తే ఇది 26 శాతం ఎక్కువగా పేర్కొంది.అంతేకాదు మరో 50 లక్షల మంది యూఎస్ ను సందర్శించేందుకు వలసేతర వీసాలు పొంది ఉన్నట్లుగా చెప్పింది. రోజూ వేల సంఖ్యలో కొత్త వీసాలు జారీ అవుతున్నాయని.. ఈ ఏడాది అమెరికాలోనే హెచ్ 1 బీ వీసాలు రెన్యువల్ చేసే ప్రయోగాత్మక కార్యక్రమాన్ని డిపార్టుమెంట్ ఆఫ్ స్టేట్ విజయవంతంగా అమలు చేసినట్లుగా వెల్లడించింది. ఇక.. అమెరికాలో నివసిస్తూ.. భారత్ కు వచ్చిన భారత అమెరికన్ పౌరుల్లో 24 వేల మందికి పైనే వీసాలు జారీ చేసినట్లుగా వెల్లడించింది.

ప్రతి వారం ఇంటర్వ్యూ మినహాయింపు ఉన్న వేల కొద్దీ వలసేతర వీసాల దరఖాస్తుల్ని ప్రాసెస్ చేసిన కారణంగా తమ వీసాల్ని గతం కంటే వేగంగా.. సలువుగా రెన్యువల్ చేసుకున్నట్లుగా వెల్లడించింది. ఈ ఏడాది విద్యార్థి వీసాలు పెద్ద ఎత్తున పొందినట్లుగా వెల్లడించింది. 2008–

09 అకడమిక్ ఇయర్ తర్వాత అమెరికాకు అంతర్జాతీయ విద్యార్థుల్ని ఎక్కువగా పంపే దేశంగా భారత్ నిలిచింది. దాదాపు 3.31 లక్షల మంది భారతీయులు అమెరికాలో చదువుతున్నారు. అమెరికాలో భారత గ్రాడ్యుయేట్ విద్యార్థుల సంఖ్య 19 శాతం పెరిగింది.

ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఏపీ కూటమి సర్కారు చేసిన అప్పు లెక్క!

హైదరాబాద్:సార్వత్రిక ఎన్నికల తర్వాత ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు చేస్తున్న అప్పుల లెక్క అంతకంతకూ ఎక్కువ అవుతోంది. అప్పులు చేయకుండా పాలనా రథాన్ని నడిపించటం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమయ్యే పని కాదు. కాకుంటే.. తాను అధికారంలోకి వస్తే సంపదను అదే పనిగా క్రియేట్ చేస్తానన్న చంద్రబాబు మాటలకు భిన్నంగా ఈ ఏడాది సాగింది.

అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు (సుమారు ఆర్నెల్ల వ్యవధిలో) చేసిన అప్పులు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. ఆర్నెల్ల వ్యవధిలో చంద్రబాబు సర్కారు చేసిన

అప్పులు రికార్డుగా మారుతున్నట్లుగా చెబుతున్నారు. బడ్జెటరీ అప్పులు రూ.74,872కు చేరుకున్నట్లుగా చెబుతున్నారు. రిజర్వు బ్యాంక్ సెక్యూరిటీస్ వేలం ద్వారా తాజాగా మరో రూ.5 వేల కోట్లు అప్పు చేయటానికి రెఢీ అవుతు న్నారు. అధికారంలోకి వచ్చింది మొదలు అప్పుల మీదనే ఫోకస్ చేశారన్న విమర్శను ఎదుర్కొంటున్నారు. కూటమి సర్కారు హయాంలో బడ్జెట్.. బడ్జెట్ యేతర అప్పులు ఏకంగా రూ. 74,590 కోట్లకు చేరినట్లుగా చెబుతున్నారు. బడ్జెట్ అప్పులే నవంబరు వరకు రూ.65,590 కోట్లుగా కాగ్ నివేదిక వెల్లడ మరో రూ.9వేల కోట్లకు ఎగబాకాయి.

మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభం

హైదరాబాద్:మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంతిమయాత్ర ప్రారంభమైంది. ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి ఈ యాత్ర మొదలైంది. నిగంబోథ్ ఘాట్ వరకూ యాత్ర కొనసా గనుంది. ఉదయం 11.45 గంటలకు అధి కారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహి ంచనున్నారు.మన్మోహన్ సింగ్ గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన నివాసంలో మాజీ ప్రధానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. ఇక ఇవాళ ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి మన్మోహన్ భౌతికకాయాన్ని తీసుకొచ్చారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అక్కడ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు నేతలు మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు.

గోవిందుడి చెంత కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శిం చుకు నేందుకు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో 29 కంపార్టుమెంట్లు నిండ పోయాయి. టోకెన్లు లేని భక్తులకు 20 గంటల్లో స్వామివారి సర్వదర్శనం అవ ుతుందని టీటీడీ అధికారులు వివరి ంచారు.నిన్న స్వామివారిని 66,715, మంది భక్తులు దర్శించుకోగా 24,503 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.06 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.డిసెంబర్ 30 నుంచి అధ్యయ నోత్సవాలుతిరుమల శ్రీవారికి ఏడాది పూర్తి నిర్వహించే 450 పై చిలుకు ఉత్సవాలలో 25 రోజుల అత్యంత సుదీర్ఘమైన అధ్యయనోత్సవాలు ఈ ఏడాది డిసెంబరు 30 నుంచి జనవరి 23వ తేదీ వరకు తిరుమల ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందుగా శ్రీవారి సన్నిధిలో దివ్యప్రబంధ పాసుర పారాయణంగా పిలిచే ఈ అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి.

పవన్ కల్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ అధికారి.. ప్రభుత్వం సీరియస్

అమరావతి : ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, మక్కువ మండలంలో పర్యటన సందర్భంగా నకిలీ ఐపీఎస్ పాల్గొనడం చర్చాంశనీయంగా మారింది. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిని సారించి విచారణకు ఆదేశాలు జారీ చేసింది.విజయనగరం జిల్లా గరివిడికి చెందిన మాజీ సైనికుడు బలివాడ సూర్యప్రకాష్ నకిలీ ఐపీఎస్ అధికారి అవతారం ఎత్తి పవన్ కల్యాణ్ పర్యటనలో బందోబస్తులో పాల్గొన్నాడు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. వై కేటగిరి భద్రతలో ఉన్న పవన్ కల్యాణ్‌కు భద్రత లోపంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు.పవన్ కల్యాణ్ భద్రతలో జరుగుతున్న లోపాలపై దర్యాప్తు చేసి , కఠిన చర్యలు తీసుకుంటామని అనిత తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. కాగా హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు నకిలీ ఐపీఎస్‌ను పట్టుకోవడానికి గాలింపు చర్యలు మొదలు పెట్టారు.

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలపై రాజకీయాలొద్దు : మాయావతి

హైదరాబాద్:మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు, స్మారకంపై రాజకీయాలు చేయడాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి తీవ్రంగా ఖండి ంచారు. మన్మోహన్ సింగ్ కుటుంబం, సిక్కు మతం యొక్క సెంటిమెంట్స్‌ను కేంద్ర సర్కారు గౌరవించాలని ఆమె హితవుపలికారు. మన్మోహన్ సింగ్ కుటుంబం ఎక్కడైతే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కోరుతున్నదో అక్కడే నిర్మించాలని సూచించారు.ఈ విషయంలో ఎవరికీ రాజకీయాలు చేసే హక్కు లేదని, కేంద్ర ప్రభుత్వం మన్మోహన్ సింగ్ కుటుంబం కోరిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని మాయ డిమాండ్ చేశారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరిగిన చోటనే ఆయన స్మారకాన్ని నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుండగా.. అక్కడ కుదరదని ఆయన స్మారకాన్ని ఎక్కడ నిర్మించాలనేది త్వరలో నిర్ణయిస్తామని కేంద్రం చెబుతోంది. ఈ నేపథ్యంలో మాయావతి తాజా వ్యాఖ్యలు చేశారు.

ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు.. త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ డబ్ల్యూహెచ్‌వో చీఫ్

హైదరాబాద్:ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధానోమ్ త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. యెమెన్ సనా అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం ఎక్కేందుకు వేచి ఉండగా వైమానిక బాంబు దాడి జరిగింది ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో విమానాశ్రయంలో ఉన్న టెడ్రోస్ ప్రాణాలతో బయటపడ్డారు.కాగా, ఖైదీల విడుదలపై చర్చలు, యెమెన్‌లో ఆరోగ్యం, మానవతా పరిస్థితులను అంచనా వేసేందుకు టెడ్రోస్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఉద్యోగులతో కలిసి అక్కడికి వెళ్లారు. చర్చల అనంతరం తిరుగు ప్రయాణంలో విమానం కోసం సనా అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో విమానాశ్రయంపై ఇజ్రాయెల్ వైమానికి బాంబు దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. అదృష్టవశాత్తూ టెడ్రోస్ ప్రాణాలతో బయటపడ్డారు. ఖండించింది.

ఈ నెల 30న ప్రత్యేకంగా సమావేశం కానున్న తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సం తాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మో హన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పిం చనుంది.భారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మో హన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబ ంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 ప్రకటించింది.

ప్రేమకు అడ్డొస్తున్నాడని..బాలిక ప్రియుడిపై ప్రేమోన్మాది దాడి

హైదరాబాద్: బాలికను ప్రేమిస్తున్న ప్రియుడిపై ఓ ప్రేమోన్మాది కత్తితో దాడికి పాల్పడ్డాడు. తన ప్రేమను నిరాకరించిన బాలిక మరో యువకుడిని ప్రేమిస్తు ఒడటంతో అతడిపై కక్షగట్టిన ఆ ఉన్మాది దాడికి తెగబడ్డాడు. బాలిక ప్రేమించే ప్రియుడి గొంతుపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. మధు రానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమీ ర్‌పేట్ వెస్ట్ శ్రీనివాసకాలనీలో గురువారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్ శ్రీనివాసకాలనీలోని కమ్యూనిటీహాల్ సమీపంలోని ఓ లేడీస్ హాస్టల్‌లో బాలిక(16) తన అక్కతో కలిసి వంటపని చేస్తున్నది.ఈ హాస్టల్‌కు సమీపంలోని బాయ్స్ హాస్టల్‌లో బాలిక బంధువులు పని చేస్తుండటంతో.. వారిని పలుకరించేందుకు బాలిక తరచూ వచ్చిపోతుండేది. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాకు చెందిన డిగ్రీ విద్యార్థి సాయిప్రవీణ్(19) ఆ బాలికకు పరిచయమయ్యాడు. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారితీసింది. అయితే బాలిక పనిచేసే హాస్టల్‌లోనే ఒడిశాకు చెందిన నసీరుద్దీన్‌ఖాన్(27) వంట పని చేస్తుండేవాడు. తనను ప్రేమించాలని నసీరుద్దీన్‌ఖాన్ బాలికను వేధించేవాడు.నసీరుద్దీన్‌ఖాన్ ప్రేమను ఆ బాలిక నిరాకరించింది. తన ప్రేమను కాదని.. సాయిప్రవీణ్‌ను బాలిక ప్రేమిస్తుండటంతో అతను కోపంతో రగిలిపోయేవాడు. సాయిప్రవీణ్‌ను ఫోన్‌లో తరచూ బెదిరింపులకు గురిచేసేవాడు. నసీరుద్దీన్‌ఖాన్ గురువారం రాత్రి 11 గంటల సమయంలో మాట్లాడేందుకు రమ్మంటూ సాయి ప్రవీణ్‌ను వెంగళరావునగర్‌కు హాస్టల్ వద్దకు పిలిపించాడు. పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో సాయిప్రవీణ్ గొంతుపై దాడికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న మధురానగర్ పోలీ సులు ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన సాయిప్రవీణ్‌ను దవాఖానకు తరలించారు. నిం ది తుడు నసీరుద్దీన్‌ఖాన్‌కు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

అన్నామలై శపథం.. అప్పటివరకు చెప్పులు వేసుకోరట

హైదరాబాద్: ఈ నేపథ్యంలో అన్నామలై సంచలన శపథాన్ని చేశారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే రోజు వరకు తాను చెప్పులు ధరించనంటూ తేల్చేశారు.తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై వరుస పెట్టి వార్తల్లోకి ఎక్కుతున్నారు. ఈ ఫైర్ బ్రాండ్ నేత ఏం చేసినా సంచలనమే. తమిళనాడులోని ప్రఖ్యాత అన్నా యూనివర్సిటీలో ఒక విద్యార్థిపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆ రాష్ట్రంలో ప్రకంకపనల్ని క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో అన్నామలై సంచలన శపథాన్ని చేశారు. తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే రోజు వరకు తాను చెప్పులు ధరించనంటూ తేల్చేశారు.కోయంబత్తూరులోని మీడియా సమావేశంలో మాట్లాడిన అన్నామలై.. డీఎంకే సర్కారు మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్నా వర్సిటీ విద్యార్థి లైంగిక వేధింపుల కేసుపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. దీనిపై తన నిరసనను వ్యక్తం చేశారు. స్టాలిన్ ప్రభుత్వాన్ని దించే వరకు తాను చెప్పులు వేసుకోనన్న ఆయన.. చెప్పులు వేసుకోకుండానే తాను నడుస్తానని తేల్చారు. ఇప్పటికే ఎన్నికల్లో డబ్బులు ఆశగా చూపనని తేల్చిన ఆయన.. రూపాయి పంచకుండానే ఎన్నికలకు వెళతామని చెప్పటం తెలిసిందే.అంతేకాదు.. చెడు అంతం కావాలని పేర్కొంటూ తన నివాసంలో కొరాడా దెబ్బలతో మురుగున్ కు మొక్కు చెల్లించుకుంటానని చెప్పిన ఆయన.. అంత పని చేసి చూపించారు. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న ఆరు మురుగన్ క్షేత్రాల్ని దర్శించుకునేందుకు 48 గంటల పాటు ఉపవాస దీక్ష చేస్తున్నట్లుగా ప్రకటించటం తెలిసిందే. ఇలా.. ఒకదానికి మించి మరొకటి అన్నట్లుగా చేస్తున్న వ్యాఖ్యలు అన్నామలై.. తమిళనాడులో హాట్ టాపిక్ గా మారారని తప్పదు.

కాస్ట్ కో'లో 19 ఏళ్ల వ్యక్తి మృతి... షాక్ లో ఇండియన్స్!

హైదరాబాద్: అమెరికాలోని అనేక భారతీయ కుటుంబాలకు "కాస్ట్ కో" కేవలం షాపింగ్ చేసే స్థలం మాత్రమే కాదు.. అదొక వీకెండ్ డెస్టినేషన్ అని అంటారు. రెగ్యులర్ గా ఫోన్ లో టచ్ లో ఉన్నప్పటికీ, లేనప్పటికీ.. వారాంతంలో మాత్రం ఇది రెగులర్ గెట్ టుగెధర్ ప్లేస్ అని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో తాజాగా కాస్ట్ కో లోని రెస్ట్ రూమ్ లో ఓ యువకుడు మృతి చెందిన విషయం షాకింగ్ గా మారిందని అంటున్నారు.అవును... అమెరికాలోని అనేక భారతీయ కుటుంబాలకు ఒక షాపింగ్ స్థలంగానే కాకుండా.. ఓ వీకెండ్ డెస్టినేషన్ గా, గెట్ టుగెదర్ గా మారిన మెకిన్నే కాస్ట్ కో లో 10 ఏళ్ల యువకుడు ఫ్యామిలీ రెస్ట్ రూమ్ లో చనిపోయిన విషాద సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘ టన గురువారం సాయంత్రం జరిగిందని అంటున్నారు. ఈ మరణానికి కారణం స్వయంగా తుపాకీతో కాలుచుకోవడమేనని చెబుతున్నారు.దీనికి సంబంధించి సోషల్ మీడియాలో షేర్ చేసిన వీడియోల్లో... క్యాండిల్ లైట్ ప్రార్థనలో భాగంగా కూడుకుంటున్న నివాసితుల్లు ఒక్కసారిగా ఈ విషయం తెలియడంతో ఆటోజోన్ దుకాణం వెలుపల పెద్ద ఎత్తున గుమిగూడిన గుంపును చూపించింది. ఈ నేపథ్యంలో.. ఈ ఘటన క్రిస్మస్ పండుగ వేళ ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపిందని అంటున్నారు.కాగా.. అమెరికాలోని ప్రతీ మూడింట ఒక భారతీయ కుటుంబాల్లో ఒకరు ఈ కాస్ట్ కో సభ్యత్వాన్ని కలిగి ఉంటారని చెబుతుంటారు. ప్రధానంగా కిరాణా సామాగ్రి, బల్క్ ఐటంస్ కోసం క్రమం తప్పకుండా విహారయాత్రలు చేస్తుంటారని.. కొన్ని సందర్భాల్లో అందులోని ఫుడ్ కోర్టుల్లో ఫిజ్జా లను ఆస్వాధిస్తారని చెబుతుంటారు.అలా భారతీయ సమాజంలో ఎంతో మిలితమైన ఈ కాస్ట్ కో లో జరిగిన ఈ దిగ్భ్రాంతికరమైన సంఘటన స్థానిక భారతీయ కమ్యూనిటీని షాక్ కి గురిచేసిందని అంటున్నారు. మరోపక్క విషయం తెలిసిన అనంతరం ఎంట్రీ ఇచ్చిన మెకిన్నే పోలీస్ అధికారులు.. నిఘా ఫుటేజ్ ని సమీక్షిస్తున్నారని తెలుస్తోంది.

ఐఐటీ కాన్పూర్ కీలక నిర్ణయం.. యూపీ పోలీస్ అధికారి పీహెచ్‌డీ కోర్సు రద్దు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్ కీలక నిర్ణయం తీసుకున్నది. రీసెర్చ్ స్కాలర్‌పై అత్యాచారం కేసు విచారణ ఎదుర్కొంటున్న పోలీసు అధికారి మహ్మద్ మొహ్సిన్ ఖాన్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను రద్దు చేసింది. యూపీ డీజీపీ కార్యాలయం సిఫార్సు నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ డాక్టర్ మనీంద్ర అగర్వాల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. డీజీపీ కార్యాలయం నుంచి ఆమోదం పొందిన తర్వాత ఖాన్ పీహెచ్‌డీ ప్రోగ్రామ్ రద్దు చేసినట్లు వెల్లడించారు.కాగా, కాన్పూర్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా పనిచేస్తున్న మొహమ్మద్ మొహ్సిన్ ఖాన్, ఐఐటీ కాన్పూర్‌లో సైబర్ క్రైమ్, క్రిమినాలజీలో పీహెచ్‌డీ చేస్తున్నాడు.

ఈ ఫాస్ట్ ఫుడ్స్ ఆరోగ్యకరమైనవే.. వీటిని తింటే శరీరానికి హాని కలగదు..

హైదరాబాద్: బయటి ఆహారం తినడం అంటే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇండ్లలో చేసే ఆహారాల కన్నా కొందరు బయటి ఆహారాన్నే అమితంగా ఇష్టపడుతుంటారు. ఇప్పుడు నడుస్తున్నది జొమాటో, స్విగ్గీ యుగం కావడంతో చాలా మంది ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్‌లను ఉపయోగిస్తున్నారు. నచ్చిన ఫుడ్‌ను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసి తింటున్నారు. అయితే అంతవరకు బాగానే ఉన్నప్పటికీ కొందరు మాత్రం ఎక్కువగా జంక్ ఫుడ్‌ను తింటున్నారు. ముఖ్యంగా బయట లభించే ఫాస్ట్ ఫుడ్‌ను అధికంగా తింటున్నారు. దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నారు. అయితే కొన్ని రకాల ఆహారాలు ఫాస్ట్ ఫుడ్ అయినప్పటికీ అవి మనకు ఆరోగ్యకరమైనవే. ఇక అలాంటి ఆరోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.గ్రిల్డ్ చికెన్ శాండ్ విచ్..గ్రిల్డ్ చికెన్ శాండ్‌విచ్‌ను ఆరోగ్యకరమైన ఫాస్ట్‌ఫుడ్‌గా చెప్పవచ్చు. అయితే ఇందులో వైట్ బ్రెడ్‌కు బదులుగా బ్రౌన్ బ్రెడ్‌ను వాడాలి. అలాగే చికెన్‌ను వేయించకుండా గ్రిల్ చేయాలి. ఇలా తయారు చేసిన గ్రిల్డ్ చికెన్ శాండ్ విచ్ ఆరోగ్యానికి మంచిదే అని చెప్పవచ్చు. కనుక బయట మీరు ఎప్పుడైనా దీన్ని తింటే ఇలా ఒకసారి ట్రై చేయండి. ఓ వైపు రుచిగా ఉన్న ఆహారం తిన్న ఫీలింగ్ కలుగుతుంది. మరో వైపు శరీరానికి హాని కలగకుండా ఉంటుంది. ఇక బయట మీరు గ్రిల్ చికెన్ లేదా ఫిష్ తింటే అవి మనకు మేలు చేస్తాయి. కానీ వాటిపై అనవసరపు ఆయిల్స్, క్రీములు గట్రా వాడకుండా తినండి. అప్పుడే అవి ఆరోగ్యకరమైన ఫలితాలను ఇస్తాయి. అలాగే ఇలాంటి ఆహారాలను తిన్నప్పుడు ఎక్కువగా పచ్చి కూరగాయలు, ఆకుకూరలను తినడం మరిచిపోకండి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.గ్రిల్డ్ చికెన్ రాప్స్..బేకరీలు లేదా రెస్టారెంట్లలో చాలా మంది చికెన్ రాప్స్ తింటుంటారు. వాటిల్లో గ్రిల్డ్ చికెన్ రాప్స్ కూడా ఒకటి. అయితే వీటిల్లో సాస్ తక్కువగా వేసి ఉపయోగించాలి. ఇలా తయారు చేసిన గ్రిల్డ్ చికెన్ రాప్స్‌ను తినవచ్చు. ఇవి ఆరోగ్యానికి మంచివే. అలాగే గ్రిల్డ్ ఫిష్ టాకోస్‌ను కూడా తినవచ్చు. ఇవి కూడా ఆరోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్ కిందకు వస్తాయి. అయితే చీజ్, క్రీములు గట్రా వాడకుండా తినాలి. దీంతో ఆరోగ్యానికి హాని కలగకుండా ఉంటుంది. అదేవిధంగా ఎగ్ వైట్ శాండ్ విచ్‌లను కూడా తినవచ్చు. వీటిల్లో కోడిగుడ్డులోని తెల్ల సొన ఉంటుంది. ఇక బ్రెడ్‌ను కూడా బ్రౌన్ బ్రెడ్‌ను ఉపయోగించాలి. ఇలా తయారు చేసిన శాండ్ విచ్‌లు ఆరోగ్యానికి మేలే చేస్తాయి. వీటిని కూడా ఆరోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్‌గా చెప్పవచ్చు.గ్రిల్డ్ వెజ్జీ బర్గర్.. బర్గర్లు అంటే ఇష్టపడని వారు ఉండరు. కానీ వీటిల్లో అధికంగా క్యాలరీలు ఉంటాయి. ఇవి జంక్ ఫుడ్ కిందకు వస్తాయి. అయితే వీటిల్లోనూ ఆరోగ్యకరమైన బర్గర్‌లు ఉంటాయి. ఇకపై మీరు బర్గర్ తినేటప్పుడు గ్రిల్డ్ వెజ్జీ బర్గర్‌ను తినండి. క్రీములను ఉపయోగించకండి. ఇది పూర్తిగా ఆరోగ్యవంతమైన ఆహారంగా పరిగణించబడుతుంది. ఇక బయటకు వెళ్లినప్పుడు ఈ ఆహారాలను కాకుండా చాలా మంది నూనె అధికంగా ఉండే ఆహారాలను, క్రీములు ఉండే ఆహారాలను తింటుంటారు. ఇవన్నీ క్యాలరీలను పెంచుతాయని, బరువు పెరిగేలా చేస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కనుక మీకు ఏదైనా ఫాస్ట్ ఫుడ్ తినాలని అనిపిస్తే పైన చెప్పిన ఆరోగ్యకరమైన ఆహారాలను తినవచ్చు. ఇవి ఆరోగ్యానికి ఎలాంటి హాని చేయవు.

బాదాం పప్పును నానబెట్టుకుని తినొచ్చా..?

హైదరాబాద్: పిల్లల నుంచి పెద్దల వరకు బాదాం పప్పును ఇష్టపడని వారు ఉండరు. సూపర్ ఫుడ్‌గా పిలువబడే ఈ బాదాంలో న్యూట్రియంట్స్, విటమిన్‌లు, ఫైబర్, మెగ్నీషియం, ఓమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి ఆరోగ్యానికి తోడ్పడుతాయి. అయితే ఈ బాదాంను ఎలా తినాలనే విషయంలో కొందరికి సందేహం ఉంటుంది. నానబెట్టుకుని తినాలా..? లేదంటే నేరుగా తినాలా..? అనే అనుమానాలు మెదులుతుంటాయి. మరి ఎలా తీసుకుంటే ప్రయోజనం ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం..బాదాంను క్రమం తప్పకుండా తినడంవల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే ఇన్సులిన్ స్థాయి అదుపులో ఉంటుంది. ఇవి గ్లూకోజ్‌ను శరీరం బాగా శోషించుకొనేలా చేస్తాయి. తద్వారా మధుమేహం అదుపులో ఉంటుంది. అయితే నానబెట్టిన బాదం తినొచ్చా..? అన్నది చాలా మందిలో ఉండే సందేహం. వాస్తవానికి కొందరు నానబెట్టిన బాదం తింటే. మరికొందరు నేరుగా తింటుంటారు.కానీ నానబెట్టిన బాదాం పప్పులు తినడమే ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకు మంచిదంటే బాదాం పప్పుల మీద ఉండే తొక్కలో టానిన్ అనే పదార్థం ఉంటుంది. అది మన శరీరం పోషకాలను గ్రహించకుండా చేస్తుంది. ఎప్పుడైతే మనం బాదాం పప్పులను నానబెడుతామో అప్పుడు ఆ తొక్క ఊడిపోతుంది.అలా తొక్క తొలగిపోయిన బాదాం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అందులోనూ ముఖ్యంగా రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే తినడంవల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇలా క్రమం తప్పకుండా బాదాంను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.ఇక బరువు తగ్గాలనుకునే వారికి కూడా బాదాం ఎంతగానో సాయపడుతుంది. ఎందుకంటే బాదాంలో ఉండే మోనో సాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువ సమయం పొట్టను నిండుగా ఉంచుతాయి. ఈ క్రమంలోనే ఆకలి తగ్గుతుంది. తద్వారా బరువు తగ్గొచ్చు. అదేవిధంగా బాదాంలో ఉండే పోషకాలు క్యాన్సర్ నివారణలో కూడా సాయపడతాయి.

ఓ1 వీసాలతోనూ యూఎస్‌లో ఉండొచ్చు..

హైదరాబాద్ సిటీ: తెలంగాణ నుంచి ఎక్కువ మంది హెచ్ 1 బీ వీసాలను కోరుకుంటున్నారని యూఎస్ అటార్నీ, గెహీ ఇమ్మిగ్రేషన్ అండ్ ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ ప్రిన్సిపల్ ఫౌండర్ నరేష్ ఎం గెహీ తెలిపారు. హైదరాబాద్‌లో తమ సంస్థ శాఖను ఏర్పాటుచేశామని వెల్లడించేందుకు బంజారాహిల్స్‌లో ఓ హోటల్‌లో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్, సోషలైట్ సుధా జైన్, వర్ధమాన నటులు అభిలాష్ సుంకర, లక్ష్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ ఎం గెహీ మాట్లాడుతూ.. యూఎస్ నిబంధనలు అనుసరిస్తూ అక్కడ ఉంటున్న వారికి ఇబ్బంది ఉండదన్నారు. విద్యార్థులు యూఎస్?లో విద్యనభ్యసించాలనుకుంటే అక్కడి ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీలలోనే అడ్మిషన్‌లు పొందితే సమస్యలు రావన్నారు. ట్రంప్ అధ్యక్ష పదవి అధిష్టిస్తే విద్యార్థులకు కష్టమనేది అపోహ మాత్రమేనన్నారు. హెచ్1బీ వీసా తిరస్కరణకు గురైందని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. ఓ1 వీసాలతోనూ యూఎస్?లో ఉండొచ్చన్నారు.సైన్స్, కళలు, విద్య, వ్యాపారం, అథ్లెటిక్స్ లేదా మోషన్ పిక్చర్, టెలివిజన్ పరిశ్రమలలో ఉండి, తమ ప్రతిభ పరంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందితే వారు ఓ1 వీసా పొందడానికి అర్హులన్నారు. హెచ్1బీ వీసాలకు పరిమితి ఉంటుందని, ఓ1 వీసాలకు ఎలాంటి పరిమితి ఉండదన్నారు. ఈ వీసా పొందిన వారు తమ రంగాలలో పనిని కొనసాగించాల్సి ఉంటుందన్నారు. ఇన్వెస్టర్‌గా వీసా(ఈబీ-5)లను సులభంగా పొందవచ్చన్నారు. సుమారు 8 లక్షల డాలర్లను పెట్టుబడి పెడితే వీసాను పొందవచ్చన్నారు.తమకు న్యూయార్క్‌లో మూడు కార్యాలయాలు ఉన్నాయన్నారు. తెలంగాణ నుంచి తమకు ఎక్కువగా హెచ్1బీ వీసాలకు సంబంధించిన కేసులు వస్తున్నాయన్నారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. యూఎస్?లో తెలుగు వారికి ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలకు తగిన సంతోషంగా ఉందన్నారు.

ప్రతి పనిలోనూ విశ్వకర్మలు కీలకం..



హైదరాబాద్: దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు.55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు.ఈసందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేషకుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

సింగరేణి సిఎండి ని కలిసిన రత్న కుమార్
ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు వినతి పత్రం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నీ కలిసి వినతి పత్రం అందజేసిన దళిత జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అండ్ సొసైటీ అధ్యక్షులు రత్నకుమార్ .ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు సింగరేణి ఏరియాలో జర్నలిస్టులకు సమావేశం ఏర్పాటు చేసుకొనుటకు సౌకర్యాలు లేనందున సింగరేణి కొత్తగూడెంలో ఆఫీసు ఏర్పాటు చేసుకొనుటకు సింగరేణి క్వార్టర్ ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన సింగరేణి చైర్మన్ బలరామ్ ఐఆర్ఎస్ త్వరలోనే దీనికి పరిష్కారం చేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేసిన దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్.

కూనంనేని సమక్షంలో 20 కుటుంబాలు సిపిఐలో చేరిక
ఏజెన్సీ గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉమ్మడి రేగళ్ల గ్రామపంచాయతీకి చెందిన 20 కుటుం బాలవారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో చేరారు. శనివారం

సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో వీరికి పార్టీ ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వాని ంచా రు. ఈ సందర్భంగా కూనంనేని మా ట్లా డుతూ కొత్తగూడెం నియోజ కవర్గంలో సిపిఐని జనం ఆదరిస్తున్నారని, ఇది ప్రజ లకు పార్టీ అందిస్తున్న సేవల ఫలితమేనని అన్నారు. నూతనంగా చేరుతున్న నాయకులు ప్రజాసంఘాల్లో భద్రతలు తీసుకొని సేవలందించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రేగళ్ల, పరిసర గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్, అంతర్గత రోడ్లు, త్రాగు, సాగు నీరు అందించేందుకు నిత్యం కృషి జరుగుతోందన్నారు. మారినేని మాధవరావు, షేక్ పాషా, దళవాయి వినయ్, శెట్టుపల్లి శివాజీ, షేక్ అన్వర్ పాషా, వాసం శివకృష్ణ, పడిగ అభిలాష్, వట్టం హరి, గంగుల రమేష్, దడవాయి వెంకటేశ్వర్లు తదితరులు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, నాయకులు కంటెం శ్రీనివాసరావు, వెంకటనర్సయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కంచర్ల జమలయ్య
గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష

డిమాండ్లు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదు
నిరసన ధీక్షలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జమలయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :కొత్తగూడెం గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో గతప్రభు త్వంకు తీరునే ప్రదర్శిస్తూ ప్రస్తుత ప్రభుత్వం కూడా అదేరీతిలో వివక్షత ప్రదర్శిస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారంకోరుతూ కార్మిక సంఘాల జేఏసి పిలుపుమేరకు బస్టాండు సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం జమలయ్య మాట్లా డుతూ కనీస వేతనాలు అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించినప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించి ఆ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని, కార్మికులకు పనిభద్రత కరువవుతోందన్నారు. కనీస వేతనం 26 చెల్లించాలని, ప్రభుత్వం జారీ జీవో ప్రకారం స్వీపర్లకు రూ.15వేలు, ఇతర విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రూ.19,500లు చెల్లించాల్సి ఉండగా ఈ జీవో ఎక్కాడా అమలుకు నోచుకోవడం లేదని, ప్రమదం జరిగి మృతిచెందిన, గాయాలపాలవుతున్న కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదన్నారు. మల్టిపర్పస్ విధానంతో కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రమాద భీమా, గ్యాట్యూటీ, సెలవుల అమలు, గుర్తింపు కార్డులు, కార్మిక చట్టాల అమలు వంటి న్యాయ ్యమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మె తప్పదని హెచ్చ రిం చారు. కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, ఎండి యూసఫ్, దుంపల అమర్నాథ్, కిషోర్ కు మార్, సలీం రామకృష్ణ, మంజుల, షరీఫ్, ప్రవీణ్, వంశీ, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల , డిసెంబర్28: కోరుట్ల మండ లంలోని పైడిమడుగు గ్రామంలో ఈరోజు అయ్యప్ప పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు అయ్యప్ప భక్తుడు జనార్ధన స్వామి నిర్వహించిన పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జువాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేశ%శీ% తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పోరాటంలో మడమతిప్పని ఎస్ఎఫ్ఐ
జెండావిష్కరించిన ఎస్ఎఫ్ఐ కళాశాల అధ్యక్షులు రిశ్వంత్

ఘనంగా జరిగిన ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :కొత్తగూడెం విద్యారంగ సమస్యల పరిష్కార పోరాటంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఏనాడు మడమతిప్పని పోరాటాలు చేసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం అ న్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు అధ్యక్షతన కొత్త గూడె ంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కార్యదర్శి రిశ్వంత్ ఎస్ఎఫ్ఐ జెం డాను ఆవిష్కరించగా కళాశాల కార్యదర్శి రమ్య భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ప్రారంభించారు. అనంతరం ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం గారు మాట్లాడుతూ.1970 డిసెంబర్ 28 నుండి 30వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం- పోరాటం' అనే నినాదంతో స్వా తంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుంది. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి ,మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ , శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద.నాగక్రిష్ణ , జిల్లా కమిటీ సభ్యులు రాంచరణ్ , టౌన్ నాయకులు నాహిద్ పాషా, కళాశాల కార్యదర్శి రమ్య, రోహిణి, రెహానా , జశ్వంత్ , మహీర్ తదితరులు పాల్గొన్నారు.

50వ ఆవిర్భావ దినోత్సవం లో రెండవ రోజు సెమినార్లో పాల్గొన్న వ్యక్తులు

కల్తీ వీరమల్లు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్
మనోజ్ మడకం మాజీ ఎమ్మెల్యే ఒడిశా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :భద్రాచలం ఆదివాసి గిరిజన అభ్యుదయ భవనంలో రెండు రోజులు పాటు జరిగిన ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం యాభైవ ఆవిర్భావ దినోత్సవం లో ముఖ్య అతిథులుగా రెండవ రోజు పాల్గొన్న కల్తీ వీరమల్లు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశమునకు స్వతంత్రం వచ్చి 77 సంవత్సరములు పూర్తి అయినది అదే విధంగా భారత రాజ్యాంగం 1950లో ఆమోదించబడి సుమారు 74 సంవత్సరాలు పూర్తయిన ఎన్నో రాజ్యాంగ స రక్షణ చట్టాలు ఆదివాసి రక్షణకు అభివృద్ధికి వచ్చిన జీవన విధానంలో ఎటువంటి మార్పు రాకపోగా ఉన్న చట్టాలు అమలు కావడం లేదు ఉన్న వాటిని రద్దు చేస్తున్నారని ఆదివాసులను ఇంకా ఆదిమ స్థితికి దిగ జారుస్తున్నారని రాజకీయ ఆర్థిక సాంఘిక సామాజిక రంగాలలో అణగదొక్కుతున్నారని అన్నారు

మనోజ్ మడకం నాజీ ఎమ్మెల్యే మల్కన్గిరి ఒడిశా మాట్లాడుతూ ఆదివాసి మేధా విద్యావంతులు అయిన శ్రీ సందా లింగయ్య దొర రాజ్యాంగ స్ఫూర్తిని అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి పథకములకు ఆకర్షితులై పందుల 74 సంవత్సరం నుండి ఆదివాసి విద్యార్థి సమస్యలపై ఆదివాసి యువజన సమస్యలపై ఆదివాసి గిరిజన జటల సమస్యల పరిష్కార కర్తగా 1974 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని తెరిచి గిరిజన విద్యార్థి మరియు యువజన అభ్యుదయ సంఘమును స్థాపించి తదుపరి అట్టి సంఘమును రిజిస్ట్రేషన్ నెంబర్ 968/74 యువ జన అభ్యుదయసంఘముగా నమోదు చేయించి ఆదివాసి గిరిజన జాతికి అభివృధానికి అభివృద్ధికి సుమారు 50 సంవత్సరాలుగా అనేక జటిల సమస్యలపై ఉద్యమాలను అలుపెరుగని పోరాటం పోరాట యోధులుగా అని గుర్తు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు పబ్లిక్ ప్లాసిక్యూటర్ రిటైర్డ్ చౌదరి లక్ష్మీనారాయణ శ్రీకాకుళం జిల్లా కూరం సత్యనారాయణ ఆదివాసి జేఏసీ వెస్ట్ గోదావరి కురుషం సుబ్బారావు నేషనల్ ట్రైబల్ లీడర్ శ్రీమతి బి ఝాన్సీ రాణి నేషనల్ ట్రైబల్ లీడర్ పున్నం రామకృష్ణ నాయకపాడు సేవా సమితి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ ఉషా కిరణ్ నేషనల్ ట్రైబల్ ఫోరం. మడివి నరసింహారావు రాంజీ గోండు సేవా సమితి డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ అదిలాబాద్ పాయం సత్యనారాయణ జి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు కీసర బజార్ ఆదివాసి పొలిటిల్ జెఏసీ వాసం రామకృష్ణ దొర ఈర్ప ప్రకాష్ ఆలంకోటి కుంజ వెంకటరమణ మడవి గౌతమి తదితరులు పాల్గొన్నారు

పాల్వంచలో కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న
రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 28 :పాల్వంచలో అంబేద్కర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. శనివారం కేక్ ఫ్యాక్టరీ ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తోపాటు కొత్వాల ప్రారం భించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లా డుతూ కేక్ ఫ్యాక్టరీ లో వినియో గదారులకు నాణ్యమైన, రుచికరమైన పదార్థాలను అందించేలా చూడాలన్నారు. సామాన్యులకు సైతం ధరలు అందుబాటులో వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాంకోడోత్ నర్సింహారావు, వాంకోడోత్ గోపి, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సి.పి.ఐ నాయకులూ బాగం హేమవంతరావు, ఎస్.కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ కోటి నాయక్, బానోత్ బాలూ నాయక్, బాదావత్ సామా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ వార్నింగ్‌పై బొత్స సత్యనారాయణ సెటైర్లు

హైదరాబాద్: కడప పర్యటన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, శాసనమ ండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనా రాయణ స్పందించారు. కడప పర్యటనలో హెచ్చరికలు చేస్తున్న పవన్ కల్యాణ్.. తన సెక్యూరిటీ వైఫలా ్యలకు ఎవర్ని బాధ్యుల్ని చేస్తారని ప్రశ్ని ంచారు. డిప్యూటీ సీఎం భద్రతలో డొల్లతనానికి ఎవరు బాధ్యులని నిలదీశారు. ప్రభుత్వం ఏమైపోయిందని ప్రశ్నించారు. ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు బలహీనపడ్డారని అన్నారు. మా ఫోన్ ఎత్తాలంటేనే డీజీపీ భయపడిపోతున్నారని చెప్పారు.ఇక, వైజాగ్ ఎయిర్‌పోర్టులో బొత్స సత్యనారాయణ కాళ్లు మొక్కి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆశీర్వాదం తీసుకున్నారనే వార్త రెండు మూడు రోజులుగా ఏపీ రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. అయితే ఈ వార్తలో నిజం లేదని.. వైసీపీ నాయకులే అబద్ధపు ప్రచారం చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వివాదంపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యవహారం తనకు అనవసరమని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. అదంతా తెలుగుదేశం పార్టీ క్రియేషన్ అని విమర్శించారు. అభద్రతాభావంతోనే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కొండపల్లి శ్రీనివాస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని అన్నారు. టీడీపీ నాయకులు విజయనగరం వెళ్లి చూస్తే చెప్పారు.

బెస్ట్ మిడ్ రేంజ్.. ప్రీమియం స్మార్ట్ ఫోన్లు ఇవే..!

హైదరాబాద్: విద్యార్థులు మొదలు గృహిణులు, వ్యాపార వేత్తలు.. అధికారులు.. ఇలా ఒక్కరేమిటి.. వాట్సాప్ మెసేజ్ పంపాలన్నా.. ఏదైనా డేటా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నా.. లేదు ఒక పర్యాటక ప్రదేశానికి వెళ్లితే సెల్ఫీ దిగాలన్నా.. స్మార్ట్ ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిపోయింది. ఒక్క క్షణం స్మార్ట్ ఫోన్ లేకుంటే మొత్తం అంధకారం అన్నట్లుగా మారిపోయింది. గతంతో పోలిస్తే మెరుగైన ఫీచర్లు గల స్మార్ట్ ఫోన్ల కోసం ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇస్తున్నారు. స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థలు సైతం ఎప్పటికప్పుడు అత్యాధునిక ఫీచర్లు, టెక్నాలజీతో సరికొత్త మోడల్ ఫోన్లతో వస్తున్నాయి. బడ్జెట్ లెవెల్ స్మార్ట్ ఫోన్లు, మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్లు, ప్రీమియం స్మార్ట్ ఫోన్ల తయారీలో ఆయా సంస్థలు బిజీబిజీగా ఉన్నాయి.గ్లోబల్ టెక్ దిగ్గజాలు ఆపిల్, శాంసంగ్‌లతో పోలిస్తే చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థలు భారతీయులకు చాలా బాగా కనెక్టయి పోయాయన్న మాటలు వినిపిస్తున్నాయి. భారతీయుల్లో చాలా మంది బడ్జెట్ చెక్ చేసుకుంటూ తమ జీవనం సాగిస్తుంటారు. కుటుంబాల బడ్జెట్‌కనుగుణంగా స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేస్తుంటారు. బడ్జెట్ ఫ్రెండ్లీ తర్వాత మిడ్ రేంజ్ కస్టమర్ల కోసం స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థలు మంచి మంచి

ఫీచర్లతో స్మార్ట్ ఫోన్లు తెస్తున్నాయి. ఆ జాబితాలో షియోమీ, రియల్‌మీ, వన్ ప్లస్ ముందు వరుసలో నిలుస్తాయి. ఐక్యూ, మోటరోలా సంస్థలు మార్కెట్ మీద గ్రిప్ సంపాదించేందుకు 2024లో బాగానే కృషి చేశాయి. ప్రతి స్మార్ట్ ఫోన్ బ్రాండ్.. తమ ఫోన్లలో ఏఐ ఫీచర్లను జత చేయడం ఆసక్తికర పరిణామం. రూ.35 వేల లోపు మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ల గురించి తెలుసుకుందామా..!ఇవీ ప్రీమియం స్మార్ట్ ఫోన్లుదాదాపు 25 ఏండ్లుగా ప్రీమియం స్మార్ట్ ఫోన్ల సెగ్మెంట్‌లో శాంసంగ్, ఆపిల్ ఐ-ఫోన్లదే ఆధిపత్యం కొనసాగుతూ వస్తోంది. కానీ, కొన్నేండ్లుగా వివో వంటి సంస్థలు ప్రీమియం ఫోన్ల జాబితాలోకి వచ్చేశాయి. గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ తన పిక్సెల్ ఫోన్లతో గట్టి పోటీ ఇస్తోంది. గూగుల్ పిక్సెల్ 7, గూగుల్ పిక్సెల్ 7 ప్రో ఫోన్లతోపాటు వివో, వన్ ప్లస్ వంటి సంస్థల నుంచి ప్రీమియం ఫోన్లు వచ్చేస్తున్నాయి. వాటిల్లో ఫోల్డబుల్ ఫోన్లు కూడా ఉండటం గమనార్హం. ప్రీమియం ఫోన్లలో మచ్చుకు కొన్ని చూద్దామా.

ఇన్వెస్టర్లకు లాభాల పంట.. బంగారం.. గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా

హైదరాబాద్: బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహి ళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూ పుతుం టారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభర ణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం పలుకుతోంది.

తడ్కల్ ముడవ అంగన్వాడీ కేంద్రంలో ఈ సి సి డే
అంగన్వాడీ టీచర్ ప్రేమల

సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 28 :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ ముడవ అంగన్వాడి కేంద్ర ంలో శనివారం టీచర్ ప్రేమల ఆధ్వర్యంలో చిన్నారుల సంరక్షకులతో ఈ సి సి డే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ ఫ్రీ స్కూల్ కార్యక్రమం పట్ల తల్లు లకు పూర్తి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రంలో పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. చిన్నారులకు ఆటపాటలతో చక్కని విద్యను బోధిస్తామని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో 2.5 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలకు చేర్పించాలని సంరక్షకులకు క్షుణ్ణంగా వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో చేర్పించిన చిన్నా రులకు విద్యతోపాటు, పౌష్టికాహారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ నిర్మల,ఆయమ్మ లలిత, సవిత,సాయవ్వ,అనిత,రామవ్వ, నరసవ్వ,నాగమణి, చిన్నారులు పాల్గొన్నారు.

ఎస్సై రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సేవాలాల్ సేన సభ్యులు

గార్ల :డిసెంబర్ 28, : బదిలీపై గార్ల మండల ఎస్సైగా పదవి చేపట్టిన ఎస్ కే రియాజ్ పాషా ను సేవాలాల్ సేన గార్ల మండలం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వారిని ఆహ్వానించారు. గార్ల మండల శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సహకరించాలని , ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కలగకుండా వారికి అందుబాటులో ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సేవాలల్ సేన మండల అధ్యక్షులు గూగులోత్ సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్, దేవేందర్,శివ, మోతిలాల్, రామారావు, గోపా, సిద్ధార్థ,మాత్రు, సీతారాం, సంపత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు బైక్ ఇస్తున్నారా... తెలంగాణ పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ :డిసెంబర్ 28, :మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే జైలుకు పంపిస్తామని హెచ్చరిక పిల్లలకు బైక్ లు ఇవ్వడంతో మీతోపాటు ఇతరులకూ ఇబ్బందులు
మైనర్లు బైక్ లు నడిపి ప్రమాదానికి కారణమైతే ఆ బాధ్యత పేరెంట్స్ దే పిల్లలతోపాటు తల్లిదండ్రులు కూడా జైలుకు వెళ్లకతప్పదన్న పోలీసులు

శ్రీహరికోటలోని షార్ నుంచి పిఎస్ఎల్ వి -సి60 ప్రయోగానికి కౌంట్‌డౌన్ ఆదివారం ప్రారంభం కానుంది

సూళ్లూరుపేట : డిసెంబర్ 28 :ప్రయోగానికి 25 గంటల ముందు అంటే రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సన్నా హాలు చేస్తున్నారు. రాకెట్ నాలుగు దశలతోపాటు ఉపగ్రహాల అను సంధాన పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ఈ రాకెట్ ద్వారా స్పేస్ డాకింగ్‌కు చెందిన స్పాడెక్స్ జంట ఉపగ్రహాలను ఇస్రో రోదసిలోకి పంపనుంది.

2025 ప్రభుత్వ సెలవులు ఇవే. జనవరి 1 హాలిడే

హైదరాబాద్ : డిసెంబర్ 28, :2025 ఏడాదికి సంబంధించిన సాధా రణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వచ్చే ఏడాదిలో మొత్తం 27 సాధారణ, 23 ఐచ్ఛిక సెలవులు ఇస్తున్నట్టు ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొన్నారు. జనవరి 14న సంక్రాంతి, మార్చి 30న ఉగాది, ఆగస్టు 27న వినాయకచవితి, అక్టోబర్ 3న దసరా, 20న దీపావళి పండుగల నేపథ్యంలో సెలవులు ప్రకటించారు. కొత్త ఏడాది సందర్భంగా జనవరి 1న ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇందుకు బదులుగా ఫిబ్రవరి 10న రెండో శనివారాన్ని పనిదినంగా ఉత్తర్వుల్లో పేరొన్నది

పురాతన రామాలయంలో భారీ అగ్నిప్రమాదం..
దెబ్బతిన్న విగ్రహాలు

భోపాల్: వందల ఏళ్ల నాటి పురాతన రామాలయంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలకు ఆ గుడి మొత్తం కాలిపోయింది. ఆలయంలోని దేవుడి విగ్రహాలు కాలి దెబ్బతిన్నాయి. గ్రామస్తులతోపాటు ఫైర్ సిబ్బంది పలు గంటలు శ్రమించి మంటలను అదుపుచేశారు.
మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భామ్‌గఢ్ గ్రామంలో 500 ఏళ్ల కిందట రాజులు నిర్మించిన రామాలయం ఉంది. శుక్రవారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆ ఆలయంలో మంటలు వ్యాపించాయి.

జనవరి మొదటివారంలో పంచాయతీ రిజర్వేషన్లు ఖరారు

హైదరాబాద్ :డిసెంబర్ 28 :గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముమ్మర కసరత్తు సంక్రాంతి తర్వాత షెడ్యూల్ విడుదల మూడు విడతల్లో ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే స్థానిక సమరం సర్పంచ్‌కు పింక్ కలర్, వార్డు సభ్యుడికి వైట్ కలర్ బ్యాలెట్లు 12,815 గ్రామ పంచాయతీలు 1.14లక్షల వార్డు సభ్యుల స్థానాలురాష్ట్రంలో వచ్చే ఏడాది నిర్వహించబోయే స్థానిక ఎన్నికలపై ప్రత్యేక ప్రభుత్వం దృష్టి సారించనుం ది. ముందు పంచాయతీ ఎన్నికలు, తర్వాత ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను వరుసగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతను సొంతం చేసుకునేందుకు ఇప్పటికే స్థానిక ఎ న్నికలకు సిద్ధమవుతోంది. ముందుగా పంచాయతీరాజ్ చట్ట సవరణకు అవసరమైన ప్రక్రియను పూ ర్తి చేసిన ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల్లో తన హ వా చాటాలని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్పంచ్‌లు, ఎంపీపీ, జడ్పీ చైర్మ న్లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ఇప్పటికే ముగిసింది. ముందు సర్పంచ్ ఎన్నికలు, ఆ తర్వా త ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. స్థానిక ఎన్నికలకు జనవరి మొదటివారంలో రిజర్వేషన్ల ప్రక్రియ పూ ర్తి కానుండడంతో సంక్రాంతి తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్టుగా తెలిసింది. మూడు విడతల్లో ఈ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భా విస్తున్నట్టుగా సమాచారం. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కులగణనకు సంబంధించి పూర్తి నివేదిక అందిందని ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ఎన్నికల కమిషన్ కూడా దీనికి సంబంధించిన చ ర్యలకు సమాయత్తం అవుతున్నట్టుగా సమాచా రం. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు ల పదవీ కాలం ముగియగా, జూలై 3వ తేదీన ఎం పిటిసి, జడ్పిటిసి సభ్యుల పదవీ కాలం ముగిసిం ది. ప్రజాప్రతి నిధుల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేప డుతోంది. జనవరి 14వ తేదీన ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే, ఆ తర్వాత 21 రోజుల్లో (ఫిబ్రవరి మొదటి వారంలో) ఎన్నికలు నిర్వహించే లా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టుగా సమాచా రం. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు గ్రామ (ఎంపిటిసి స్థానాలు) ఉండేలా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. బ్యాలెట్ పేపర్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతలు గా నిర్వహించాలని నిర్ణయించిన ఎన్నికల సం ఘం ఆ ప్రకారం ఒక్కో జిల్లాలోని మండలాలకు మూడు విడతలుగా ఎన్నికలను నిర్వహించనున్నట్టుగా తెలిసింది. దీంతోపాటు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహించాల ని నిర్ణయించినట్టు సమాచారం. అందులో భాగం గా సర్పంచ్‌కు పింక్, వార్డు సభ్యుడికి వైట్ కలర్ బ్యాలెట్ పేపర్ ఉపయోగించనున్నట్టుగా తెలిసిం ది. రాష్ట్రవ్యాప్తంగా 12,815

మాదన్నపేట ను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు
కలెక్టర్ వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు

వరంగల్:డిసెంబర్28, గ్రామీణ పల్లెలకు తీవ్ర నష్టం కలిగించే నర్సంపేట మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాద న్నపేట గ్రామస్తులు వరంగల్ జిల్లా కలెక్టర్ కు ఈ రోజు వినతిపత్రం అందజేశారు .మాదన్నపేట లో మిర్చి రైతుల అవగాహన సదస్సుకు విచ్చేసిన కలెక్టర్ ను గ్రామ స్తులు కలిసి తమ ఆవేదనలు వెలిబుచ్చారు .ఇప్పటికే అనేక సమస్యలతో బాధపడుతున్న వ్యవసాయ రంగం , వ్యవసాయ కూలీలు ఈ విలీనం వల్ల తీవ్రంగా నష్టపోతారు . ఉపాధి పథకం రద్దు కావడం మూలంగా , కూలీలు తమ ఉపాధిని కోల్పోతున్నారని , అంతేకాకుండా మున్సిపాలిటీ పన్నుల భారం మరింత పెరిగి , రైతులు ప్రజలు రోడ్డున పడే ప్రమాదం ఉంద న్నారు .ప్రజాభిప్రాయం లేకుండా ,గ్రామసభ నిర్వహించకుండా ఏకపక్షంగా గ్రామాలను విలీనం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని వారు హెచ్చరించారు .
స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ మీ అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు .వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు కొత్తకొండ రాజమౌళి ,కేశెట్టి సదానందం ,దండు రవి ,పోలబోయిన నూతన్ కుమార్ ,దేశీ ని , సుదర్శన్ గంధం రాజు ,పెసరు శ్యామ్ రాజ్ ,కర్నే సాంబయ్య మొలుగూరి చంద్రమౌళి ,కేశెట్టి శ్రీనివాస్ ,దండు రమేష్ ఎండి , అజీం పాషా ఆకుల ప్రశాంత్ , మొలుగురి సురేందర్ , కొత్తకొండ శ్రీకాంత్ , అనుమల రాజేష్ , కొర్ర గవార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు సంతోష్

ఆదిలాబాద్ : డిసెంబర్ 28:ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ జవాబుదారితనం, పారదర్శకత కోసమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరులకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులు అందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు.
సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులు వెంకట్, అరవింద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సిపిఐ శత వార్షికోత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయండి
డిసెంబర్ 30న ఎన్జీ కాలేజీ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ

పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

గరిడేపల్లి : డిసెంబర్ 28 :భారత కమ్యూనిస్టు పార్టీ వందవ సంవత్స రంలోకి అడుగిడిన సందర్భంగా, నల్గొండ ఎన్ జి కాలేజీ మైదానం లో ఈ నెల 30వ తారీఖున ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగసభకు వేలాది మంది ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. సిపిఐ నూరు వసంతాల వేడుకల సందర్భంగా గరిడేపల్లి మండలం లోని కొండాయిగూడెం గ్రామం లో పార్టీ పతాకాన్ని ఎగురవేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లపుడూ అండగా ఉండేది ఎర్రజెండా, సిపిఐ మాత్రమేనని, మిగతా పార్టీలు ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించి, ఆ తర్వాత కనిపించవని, మళ్ళీ ఎన్నికలప్పుడు మాత్రమే వస్తారని, సిపిఐ అలా కాదని ప్రజలకు ఎల్లపుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, కేతిరెడ్డి సంజీవరెడ్డి, కర్నె సైదిరెడ్డి,పొట్టబత్తిని వెంకటేశ్వర్లు, దైద ఏసుపాదం, షాద్రాక్,మాతంగి వెంకన్న, ప్రకాశం ప్రేమానందం, బందు రామయ్య, మాతంగి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులో 8 గంటల పని విధానం అమలు చేయాలి
శీతల రోష పతి టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

హుజూర్నగర్ : డిసెంబర్ 28,
:రైస్ మిల్ లో పనిచేసే దిన కూలీలకి 8 గంటల పని విధానం అమలు చేయాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరినారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత పోలిశెట్టి లక్ష్మీ నరసింహ రావు కి దిన కూలీల డిమాండ్ నోటీస్ రెండోది ఇచ్చిన అనంతరం రోషపతి మాట్లాడుతూ ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు లొ పనిచేసే కార్మికులకు రోజుకూలితో పాటు అల్వెన్స్ పెంచాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరినారు. 10 గంటల నుంచి 12 వరకు మిల్లులో వివిధ పనులు చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని రైస్ మిల్లు లో ఎక్కువ మంది మహిళలు రోజు వారిగా పని చేసేవారు. కాబట్టి వారి ఇంటి వద్ద కూడా కుటుంబ పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ దిన కూలీల టి యన్ టి యు సి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాముల కోటమ్మ,అమరవరపు స్వరూప, మున్ని సుజాత,ఫాతిమా, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ సూచించిన పిసి నెంబర్లు వేయించుకోవాలి
ప్రతి డ్రైవరు లైసెన్సు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

పచ్చిపాల ఉపేందర్ టిఆర్ఎస్ కేవి నియోజకవర్గ అధ్యక్షులు

హుజూర్నగర్ : డిసెంబర్ 28 :టిఆర్ఎస్ కెవి అనుబంధ సంఘమైన మినీ ట్రాన్స్పోర్ట్ ట్రైన్ ట్రాలీ ఆటో యూనియన్ జనరల్ బాడీ బొల్లం నాగేంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కార్మిక సంఘ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ యూనియన్ లోప్రతి ఒక్క సభ్యుడు వెహికల్ కి. పోలీసు డిపార్ట్మెంట్ వారు సూచించిన విధంగా పిసి నంబర్లు వేసుకోవాలని సంబంధించిన స్టిక్కర్లు ఇవ్వటం జరిగినది మరియు డ్రైవర్ కు లైసెన్స్ కలిగి ఉండాలి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి ఏదైనా ప్రమాదం జరుగుతే ఆర్థికపరమైన ఇబ్బందులు లేకుండా ఉంటుందని కుటుంబానికి భరోసాగా ఉంటుందని అని అన్నారుఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కుందూరి శ్రీనివాస్ కార్యదర్శి వీరమల్లు కోశాధికారి ఎస్కే గౌస్ సహాయ కార్యదర్శి మంగయ్య మాజీ అధ్యక్షులు దగ్గుల నరేష్ రెడ్డి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది

ఆలయ అభివృద్ధికి సమావేశమైన కమిటీ

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 28, చింతల మానేపల్లి మండలంలోని గూడెం గ్రామపంచాయతీ శివ పెల్లి గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ శంభో మహదేవ్ గోటు సమితి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నెగూడెం బండి ఇస్తారు స్వామి అధ్యక్షతన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గూడెం గ్రామం నుండి శివ పెల్లి గ్రామం ఆలయం వరకు నూతన రోడ్డు మంజూరు చేయుటకు, జిల్లా కలెక్టర్ తో పాటు ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క ద్వారా జిల్లా ఇన్చార్జ్ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) గారికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం చింతల మానేపల్లి మండలంలోని ఆదివాసి, గిరిజనుల భూములకు రక్షణ కల్పిస్తూ, సాగునీటిని ఏర్పాటు చేయుట గురించి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొమరం కనకయ్య, చింతల మానేపల్లి మండల అధ్యక్షులు భూష శంకర్, బెజ్జూరు మండల అధ్యక్షులు కొడపశంకర్, బెజ్జూర్ మండల సర్ మేడి ఆత్రంనందరం, ప్రధాన కార్యదర్శి మడావి గిర్మాజీ, శివ పెల్లి పటేల్ పోరిశెట్టి పొట్టి, కోయపల్లి పటేల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఐపిఎస్ అధికారిని అరెస్టు చేసిన సాలూరు రూరల్ పోలీసులు

పార్వతీపురంమన్యం జిల్లా, సాలూరు, డిసెంబరు 28, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సాలూరు నియోజకవర్గం పర్యటనలో భద్రతా లోపం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఈ నకిలీ ఐపీఎస్ అధికారితో చాలామంది ఫోటోలు సెల్ఫీలు కూడా దిగారు. ఎవరి నూతన అధికారి అని విచారణ జరిపిన పిమ్మట నకిలీ ఐపీఎస్ అని తేలింది.. నకిలీ ఐపీఎస్ విజయనగరం జిల్లా గరివిడి కి చెందిన మాజీ సైనికుడు సూర్య ప్రకాష్ గా గుర్తించారు పవన్ కళ్యాణ్ పర్యటనలో నకిలీ ఐపీఎస్ అధికారి అరెస్టు చేసి సాలూరు రూరల్ పోలీసులు విచారణ చేశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై మతోన్మాదుల దాడిని ఖండిస్తున్నాం

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఫ్) గార్ల మండల శాఖ

గార్ల :డిసెంబర్ 28 :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం, తుక్కు గూడ గ్రామఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులు రాములు పై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఫ్) గార్ల మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి నాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోత్ బాలాజీ నాయక్ తీవ్రంగా ఖండిచారు .టీపీటీఫ్ నాయకులు మాట్లాడుతు తుక్కుగూడ పాఠశాలలో డిసెంబర్ 21వ తేదీన, విద్యార్థులను లెక్కలు అడిగిన సందర్భాన, సరిగా అప్ప చెప్పనందుకు గాను విద్యార్థిని పక్కకు నిలబెట్టిన కారణంగా, "కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే" దుష్ప్రచారం చేసి, దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి, 23 వ తేదీ వరకు కొంత మందిని సమీకరించి, ప్రణాళిక బద్ధంగా ప్రధానోపాధ్యాయుని పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న అయ్యప్ప మాల ధరించిన విద్యార్థి, ఇతర స్వాములవారి కాళ్లకు గురువు చేత మొక్కించడం అత్యంత హేయమైన చర్యఅని ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థుల సమక్షంలో ఒక గురువు చేత విద్యార్థుల కాళ్ళను మొక్కించే ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క పవిత్రమైన స్థానాన్ని తగ్గించడమే కాకుండా వారి యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుందని ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు లేకుండా, మత సంఘాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రధానోపాధ్యాయునిపై భౌతిక దాడి చేసి, అతని చేత విద్యార్థి యొక్క కాళ్ళను మొక్కించడం, అనేది చట్ట వ్యతిరేకమైనదని,అమానవీయమైనదని,సమాజంలోని మూఢ నమ్మకాల పట్ల అవగాహనను కల్పించి శాస్త్రీయతను బోధించే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్ల మొక్కించడం, దానిని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం, కుట్రపూరితంగా ప్రణాళిక బద్ధంగా చేసిన భౌతిక, మానసిక దాడిగా పరిగణిస్తు,దాడికి సూత్ర దారులైన నిందితులపై, ప్రధానోపాధ్యాయుడు రాములు పెట్టిన కేసును అక్కడి పెద్దలంతా ఒత్తిడి చేసి, కేసులు విరమించుకునేలా చేయడం కూడా అత్యంత దుర్మార్గమైనదని,
ఈ దాడి విషయాన్ని ప్రభుత్వం, పోలీసులు సుమోటో గా తీసుకొని నిందితులపై కేసులను నమోదు చేసి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడుపుకోవాలి పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్

ఓదెల : డిసెంబర్ 28 : పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో శనివారం పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమం చేపట్టారు.స్థానిక ఆటోడ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు 18 సంవత్సరాలు పైబడిన వాళ్లే ఆటో నడపాలని నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలన్నారు. 1)ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలి 2)మద్యం తాగి ఆటో నడపరాదు3)ఆటో పేపర్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి 4)ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు 5)రోడ్లమీద ఆటోలో నిల్ప రాదు. 6) ఆటోలో అనుమాన వ్యక్తులు ప్రయాణం చేసిన యెడల పోలీసులకు తెలియజేయాలి
7) ఆటోలో మ్యూజిక్ సిస్టం పెట్టరాదు8) మహిళల ప్రయాణికుల పట్ల వృద్ధుల పట్ల గౌరవం చూపెట్టాలి,9) పోలీసు స్టేషను లో ప్రతి ఒక్క ఆటోకు టాప్ నెంబర్ ను . తప్పకుండా ఆటో యజమానులు తమ ఆటోలకు టాప్ నెంబర్ ను వేసుకోవాలి.నిబంధనలు ఉల్లంఘించి ఆటోలు నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుంది పోత్కపల్లి ఎస్ఐ రమేష్ తెలిపారు. అనంతరం వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న డ్రైవర్ ఆనంద్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నెలవారి నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.శ్రీనివాసరావు ఐపీఎస్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 28,
జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారి నెల సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి శ్రీనివాసరావు అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, పిడిఎస్, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన సత్వర సేవలు అందించాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీలు కరుణాకర్, రామానుజన్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమయం ముగుస్తున్న పూర్తికాని ఇందిరమ్మ ఇండ్ల సర్వే

సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని చెన్నారావుపేట మండల అధికారులను కోరిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వంగపండ్ల చిన్న రాజు యాదవ్

చెన్నారావుపేట:28 డిసెంబర్
వరంగల్జిల్లా,చెన్నారావుపేట మండలం, జల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ సర్వే సమయం ముగుస్తున్న వేళ గ్రామ ప్రజలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని కావున అధికారులు సర్వేను వేగవంతం చేయాలని కోరారు .తెలం గాణ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుందని, ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ను ఏర్పాటు చేశారని, ఒక సర్వేయర్ రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని టార్గెట్గా పెట్టారని కానీ చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామంలో మండల అధికారులు సర్వే పనులను నిర్లక్ష్యం చేస్తూ గ్రామ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని, యాప్ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ చెన్నారావుపేట మండల అధికారులను వెంటనే ఆదేశించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ కోరారు.

ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు

చెన్నారావుపేట:28 డిసెంబర్ వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మం డల,ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల శనివారం గ్రామ పం చాయతీ ఆవరణలో సంతాపం తెలిపారు. అనంతరం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు వట్టె.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ: భారతదేశ ప్రజలకు మన్మోహన్ సింగ్ ఎనలేని సేవలు అంది ంచారని, ఆహార భద్రత చట్టం, రేషన్ కార్డులు, ఉపాధిహామీ పథకం, రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 లాంటి ఎన్నో చట్టాలను తీసుకువచ్చి అదే విధంగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో కూడా మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిదని కొనియాడారు .
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెరు మాండ్ల. మల్లారెడ్డి, సమ్మెట.బిక్షపతి, వట్టె.శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల.సుదర్శన్ రెడ్డి, గుల ్లపెల్లి.ఐలయ్య, బొమ్మర.కొమ్మలు, గుల్లపెల్లి.రమేష్, మెరుగు.కుమారస్వామి, గుల్లపెల్లి.కర్ణాకర్, సమ్మెట.యాకయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు వట్టె.శ్రీనివాస్ రెడ్డి, సమ్మెట.రాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

ఆసిఫాబాద్ఎస్ హెచ్ ఓ రవీందర్ కు వినతిపత్రం

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో

కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 28 :కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతన వేడుకలు శాంతియుతంగా జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేయాలి, యువత మరియు మందుబాబులు ఆకతాయి కుర్రోళ్ళు విచ్చలవిడిగా, వేడుకలలో వాహనాలలో ద్విచక్ర వాహనాలపై హారన్ కొడుతూ ప్రజలను, భయభ్రాంతుల గురి చేసే అవకాశం ఉంది, అంతేకాకుండా పాఠశాలలు కళాశాలలు మైదానాలు రోడ్లపై యువత మందులు తాగుతూ చిందులు వేస్తూ మందు బాటిల్లను పగలగొట్టి అల్లలు చేసే అవకాశాలు ఉంటాయి, వాటిని దృష్టిలో పెట్టి శాంతి భద్రతలను కట్టుదిడం చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీగా ఆసిఫాబాద్ ఎస్ హెచ్ ఓ బుద్దే రవీందర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గేడం టికానందు , గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డి

ఎల్బీనగర్: డిసెంబర్ 28 :ఆపదలో ఉన్న పేదవారికి అభయ హస్తాన్ని అందిస్తూ పేదల గుండెల్లో గుడి కట్టుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ ను శనివారం తమిళనాడులోని వసూర్ లో అందజేశారు. గౌరవ డాక్టరేట్ ను అందుకున్న కె.రాజ్

కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతున్న వారికి చేయూతనందిస్తూ, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ విశేష సేవలు అందిస్తున్నామని తెలిపారు. తాము చేస్తున్న సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ ను అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ తో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడంలో తనకు ప్రోత్సహించిన ఫౌండేషన్ సభ్యులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు రాజ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టెలికాం వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యం

ట్రాయ్ కాగ్ సభ్యురాలు కల్లెపు శోభారాణి

నల్లగొండ జిల్లా:28 డిసెంబర్
నల్లగొండ జిల్లా,నకిరేకల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టెలికాం వినియోగదారులకు, ప్రజలకు, విద్యార్థులకు టెలికాం సంబంధిత విని యోగలపై అవగాహన సదస్సు నిర్వహి ంచారు. ట్రాయ్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో నిర్వహించిన సదస్సులో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ కాగ్ తెలంగాణ రాష్ట్ర సభ్యురాలు కల్లెపు శోభారాణి మాట్లాడుతూ:భారత ప్రభుత్వం 1997 సంత్సరంలో టెలికామ్ వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రపంచంలోనే మన భారతదేశం రెండవ స్థానంలో ఉందని, మొబైల్ వినియోగదరులు టెలికాం సంస్థల నుండి ఉత్తమ సేవలు పొందెల ఈ తరహా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, 2025 నాటికి దేశవ్యాప్తంగా 6లక్షల గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని, ఐడియా రిలయన్స్ జియో ఆధారిత సంస్థలు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.వినియోగదారుకు ఎలాంటి ఇబ్బందులు అయినా ఏర్పడితే 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయాలని, సంచార్ స్వాద్ కూడా పిర్యాదు చేయవచ్చు అని, మరియు అనవసర ప్రకటనలు సంబంధించిన కాల్ ఎస్ఎంఎస్ మెసేజ్లను నియంత్రించే అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.
మై కాల్ మై స్పీడ్ ఆప్ తో కూడా నిరంతరం సేవ లు తీసుకురావడం జరిగిందని,ఇప్పటివరకు 48 కోట్ల మంది వినియోగదారులు వినియోగించుకున్నారని, అవాంచిత కాల్స్ మొబైల్ వినియోగారులకు ప్రధాన సమస్యగా మారడాన్ని ట్రాయ్ గుర్తించి 1909 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యదు చెయ్యవచు అన్నారు.కావున ప్రతి ఒక్కరు టెలికాం రంగంలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండి తమను తాము కాపా డుకునే విధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాపిరెడ్డి, స్వ ప్న, మాదవి, గాయత్రి, రాజ్ కుమార్, ప్రముఖ సంఘ సేవకులు రమేష్, కోమల, రవివర్మ మ రియు సంస్థ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ముబీన్ ఖాన్, ఫీల్డ్ ఆఫీసర్ సౌ జన్య, కీర్తన మరియు పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, విద్యార్థులు, టెలికాం వినియోగదారులు పాల్గొన్నారు.

అన్నా వర్సిటీలో అత్యాచారంపై మహిళా పోలీస్ అధికారిణిలతో సిట్..

చెన్నై: అన్నా యూనివర్సిటీక్యాంపస్లో విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటనపై దర్యాప్తు కోసం మహిళా పోలీస్ అధికారిణులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. అలాగే బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని శనివారం ఆదేశించింది. తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ క్యాంపస్లో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రతిపక్షాలు ఈ సంఘటనపై ఆగ్రహం వ్యక్తం చేశాయి.కాగా, ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి బదిలీ చేయాలంటూ మద్రాస్ హైకోర్టు పిటిషన్ దాఖలైంది. జస్టిస్ ఎస్ఎం సుబ్రమణ్యం, జస్టిస్ వీ లక్ష్మీనారాయణలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్పై శనివారం విచారణ జరిపింది. కేసు దర్యాప్తు కోసం ముగ్గురు మహిళా ఐపీఎస్ అధికారిణులతో కూడిన సిట్ను ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది. బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే బాధిత విద్యార్థిని చదువు ప్రభావితం కాకుండా చూడాలని, అన్నా యూనివర్శిటీ ఆమె నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది.

జనవరి 20 నుంచి దావోస్ సదస్సు.. ఏడుగురు కేంద్ర మంత్రులు.. ముగ్గురు సీఎంలతో భారత్ ప్రతినిధి బృందం.. చర్చనీయాంశాలివే..!

హైదరాబాద్: ప్రతి ఏడాది మాదిరిగానే 2025లోనూ దావోస్లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు జరుగనున్నది. వచ్చే జనవరి 20 నుంచి ఐదు రోజులు జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సుకు ఏడుగురు కేంద్ర మంత్రులు, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సీఆర్ పాటిల్, చిరాగ్ పాశ్వాన్, కే రామ్మోహన్ నాయుడు, జయంత్ చౌదరి హాజరవుతారు. వీరితోపాటు ముగ్గురు ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్ (మహారాష్ట్ర), నారా చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్), ఏ రేవంత్ రెడ్డి (తెలంగాణ)తోపాటు వందలాది మంది ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు హాజరు కానున్నారు.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, తన కొడుకు మంత్రి నారా లోకేష్ తో కలిసి ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సుకు హాజరవుతారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, తమిళనాడు మంత్రి టీఆర్బీ రాజా, ఉత్తరప్రదేశ్ మంత్రి సురేశ్ ఖన్నా

పాల్గొంటారు. 2025 జనవరి 20 నుంచి ఐదు రోజుల పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల అధ్యక్షులు, ప్రధాన మంత్రులు, ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు, ఇంటర్ పోల్, నాటో, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, డబ్ల్యూటీఓ అధికారులు హాజరవుతారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు- తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ సహా పాకిస్థాన్, బంగ్లాదేశ్ సీనియర్ మంత్రులు కూడా పాల్గొంటారు.ప్రభుత్వ అధినేతలు, అధికారులతోపాటు దిగ్గజ కార్పొరేట్ సంస్థల అధిపతులు కూడా సదస్సులో పాల్గొంటారని భావిస్తున్నారు. రిలయన్స్, టాటా సన్స్, అదానీ గ్రూప్, బిర్లా, భారతీ, మహీంద్రా, గోద్రేజ్, జిందాల్, బజాజ్, వేదంతా గ్రూపు సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ముకేశ్ అంబానీ, గౌతం అదానీల భవిష్యత్ తరం ప్రతినిధులు, ఇన్ఫోసిస్ సీఈఓ సలీల్ పరేఖ్, విప్రో నుంచి రిషాద్ ప్రేమ్ జీ, రెన్యూ సుమంత్ సిన్హా, పేటీఎం విజయ్ శేఖర్ శర్మ, సీరం ఇన్ స్టిట్యూట్ సీఈఓ అదార్ పూనావాలా తదితరులు పాల్గొంటారు.ఈ సదస్సులో నైతికంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడకం, భూతపం వంటి ఉమ్మడి సవాళ్లు, అధిక రుణ భారం, తక్కువ వృద్ధిరేటు నుంచి బయట పడే మార్గాలపై డబ్ల్యుఈఎఫ్ సదస్సులో చర్చిస్తారు. ఏఐ, క్వాంటం టూ ఎనర్జీ టెక్, బయోటెక్, హెల్త్ టెక్ వంటి ఇంటర్ కనెక్టెడ్ టెక్నాలజీస్తో ఉత్పాదకత పెంపు, జీవన ప్రమాణాల పెంపుదల తదితర అంశాలపై చర్చిస్తారు.

సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత

లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుది సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.

కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజ లందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్టించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో

రాణి మహల్

మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని

స్కంద పుష్కరిణి

నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా

రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.

ఏకశిల ధ్వజస్తంభం

బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.

అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.

ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.

ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేననీ, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

137 టన్నుల బండ రాయి..

పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్టే ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.

మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్

జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా ఆప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి. జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చే స్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

నడక, సైక్లింగ్, నీళ్లలో ఏరోబిక్స్ చేస్తున్నారా..

ఇది మీ కోసమే!

ఆర్థరైటిస్ రోగులకు ఎముకల బలం కోసం స్మార్ట్ పద్ధతి!

ఎస్ అంటే 'స్టార్ట్ స్లో అండ్ గో స్లో : ఆర్థరైటిస్‌తో బాధపడేవారు డాక్టర్లు సూచించిన విధంగా తమకు అనువైన తేలికపాటి వ్యాయామాల్ని ప్రారంభించాలి. అతి మెల్లిగా మొదలు పెట్టి.. క్రమంగా పెంచుకుంటూ పోవాలి.

ఎమ్ అంటే మాడిఫై యువర్ యాక్టివిటీ వెన్ ఆర్థరైటిస్ సింప్టమ్స్ ఇంక్రీజ్ : ఆర్థరైటిస్ లక్షణాల్లో ప్రధానమైనది కీళ్లనొప్పి. ఇది తరచూ వస్తూ పోతూ ఉంటుంది. నొప్పి వచ్చి, అది తీవ్రమైనప్పుడు బాధితులు చేసే ఆ వ్యాయామరీతులను వారి లక్షణాలకు తగ్గట్లుగా మార్చుకోవాలి. ఉదాహరణకు తీవ్రత పెరిగినప్పుడు వ్యాయామం చేసే వ్యవధినీ, వ్యాయామ తీవ్రతనూ తగ్గించుకోవాలి. దీనివల్ల నొప్పి మరింతగా పెరగకుండా చూసుకోవచ్చు.

ఏ అంటే ఏక్టివిటీస్ షుడ్ బి జాయింట్ ఫ్రెండ్లీ: బాధితుల వ్యాయామాలు వారి కీళ్లకూ, కండరాలకు మరింత మేలు చేసేలా ఉండాలి. ఉదాహరణకు వ్యాయామాల్లోని తేలికపాటివి... అంటే నడక, సైక్లింగ్, నీళ్లలో చేసేవి బాధితులకు శ్రమ ఎక్కువగా కలిగించవు. పైగా అవన్నీ చాలావరకు స్వాభావికమైనవే. నీళ్లలో వ్యాయామాలు చేయడం వల్ల కీళ్లపై పడే శరీర బరువు బాగా తగ్గుతుంది. అందువల్ల నీళ్లలో ఏరోబిక్స్ కీళ్లకు మేలు చేసేవిగా (జాయింట్ ఫ్రెండ్లీ)గా ఉంటాయన్నమాట.

ఆర్ అంటే రికగ్నైజ్ సేఫ్ ప్లేసెస్ అండ్ వేస్ టు బి యాక్టివ్: ఆర్థరైటిస్ ఉన్నవారిలో ఎముకలు పెళుసుబారి ఉంటాయి. అందుకే అవి చిన్నపాటి శ్రమకు కూడా విరిగే అవకాశాలు ఎక్కువ. అందుకే వ్యాయామం చేయడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవడం కూడా అవసరమే. ఉదాహరణకు పార్క్‌లో నడుస్తున్నప్పుడు... అక్కడి వాకింగ్ ట్రాక్ పగుళ్లు లేకుండా, స్లిప్ అవ్వడానికి అవకాశం లేకుండా సురక్షితంగా ఉండటం అవసరం.

అలాగే చుట్టుపక్కల పెద్ద బండరాళ్లు ఉన్న ప్రదేశమైతే.. పొరబాటున పడిపోతే తలకు బలమైన గాయాలయ్యే అవకాశం ఎక్కువ. అలాంటివేవీ లేని సమతల ప్రదేశంలోనే వ్యాయామం చేయాలి. ఒకవేళ కాస్తంత సాయం సమయంలో చీకటిపడ్డప్పుడు వాకింగ్ చేస్తుంటే, అక్కడ తగినంత లైట్ల వెలుతురు ఉండేలా చూసుకోవాలి.

టీ అంటే టాక్ టు హెల్త్ ప్రొఫెషనల్ : చిన్నవయసు ఆరోగ్యవంతులు కాకుండా... మరెవరు(అంటే కీళ్లనొప్పులు, గుండెజబ్బులు... వంటివి ఉన్నవారు) వ్యాయామాలు ప్రారంభించినా... ముందుగా ఓసారి వ్యాయామ నిపుణుడితోపాటు డాక్టర్ (లైఫ్‌స్టైల్ నిపుణులు లేదా ఆర్థో / గుండె / ఫిజీషియన్)ను సంప్రదించి, తమకు తగిన వ్యాయామాలేమిటో తెలుసుకోవాలి. మరీ ముఖ్యంగా దీర్ఘకాలిక (క్రానిక్) వ్యాధులతో బాధపడేవారు ఎలాంటి వ్యాయామాలు చేయాలో నిపుణులు మాత్రమే సూచిస్తారు.

పిల్లలు కాయగూరలు, పండ్లు తినడం లేదా? నూడుల్స్ ఇష్టమా.. అయితే..

చిన్న పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అన్ని పోషకాలు ఉండే సమతులాహారం అవసరం. చాలా మంది పిల్లలు అన్నం తినకుండా మారాం చేస్తూ ఉంటారు. ఇలాంటప్పుడు తల్లిదండ్రులు కొన్ని చిన్నపాటి జాగ్రత్తలతో వారు తినేలా చేయవచ్చు. ఆకుకూరలు, కాయగూరలు తినడం ఇష్టం లేదనే పిల్లలకు కూరగాయలన్నీ కలగలిపి చేసే... గ్రిల్డ్ వెజిటెబుల్ శాండ్‌విచ్, వెజిటెబుల్ ఆమ్లెట్ లాంటివి తయారు చేసి ఇవ్వవచ్చు. నూడుల్స్ ఇష్టంగా తినేట్లయితే... అన్ని రకాల కూరల ముక్కలను దాంతో కలిపి వండి ఇవ్వవచ్చు. అన్నంతో లేక నూడుల్స్‌తో గుడ్డు/ఆకుకూరలు/కాయగూరలు కలగలిపి వెజ్‌ఫ్రైడ్ రైస్ /ఫ్రైడ్‌నూడుల్స్‌లా కూడా తయారు చేసి తినిపించవచ్చు. మాంసాహారం తినేవారు, చికెన్, మటన్, చేపల కూరలు పెట్టవచ్చు. సాధారణంగా పిల్లలు అవి ఇష్టంగానే తింటారు.

అలాగే లెగ్యూమ్స్ (దాల్స్), బాదాం, జీడిపప్పు, వాల్‌నట్ వంటి నట్స్ ఇవ్వాలి. వాటిలో ప్రోటీన్స్, విటమిన్స్ ఎక్కువగా ఉన్నందున వారికి అవసరమైన అన్ని పోషకాలూ లభిస్తాయి. పండ్లు తినని పిల్లలకు వాటిని ముక్కలు గా కోసి కస్టర్డ్‌తో/ఐస్‌క్రీమ్‌తో కలిపి ఇవ్వడం, ఫ్రూట్ సలాడ్స్ రూపంలో అందించడం లేదా జ్యూస్‌గా తీసి ఇవ్వవచ్చు. పండ్లు తినని పిల్లలు కూడా పండ్ల రసాలను ఇష్టం గా తాగుతారు. ఇక పిల్లలు పాలు తాగకపోతే వారికి మిల్క్‌షేక్ తయారు చేసి ఇవ్వవచ్చు.

రోజూ పిస్తా పప్పు తింటున్నారా.. అయితే అందులోని విటమిన్ బీ6 వల్ల..

పిస్తా పప్పు.. చూడగానే నోరూరిపోతుంది! చటుక్కున రెండు పప్పులు తీసుకుని నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. చాలా మంది రోజూవారీ డైట్‌లో తప్పక దర్శనమిస్తుంది ఈ పిస్తా. ఈ అలవాటు మంచిదే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. నిజానికి.. పిస్తా కేవలం రుచికి మాత్రమే కాదు... మంచి బలవర్ధకమైన ఆహారం కూడా.

కొంచెం తిన్నా చాలు కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. అదే సమయంలో మనకు కావాల్సిన శక్తి లభిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సాగవుతోన్న ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌లో పిస్తా కూడా ఒకటి. మరో విషయం.. పిస్తా, కాజూ ఒకే జాతికి చెందినవి.

- పిస్తా పప్పులో ఉండే పోషకాలు:
- పిస్తా పప్పులో ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు ఉంటాయి.
- పిస్తాలో పీచు పదార్థాలు, మాంసకృత్తులు కూడా ఎక్కువే.
- ఇక పిస్తాలో లభించే విటమిన్లు.... విటమిన్ బి6, సి, ఇ.
- పిస్తాలో పొటాషియం చాలా ఎక్కువ.
- ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్ క్యాల్షియం లాంటి ఖనిజ లవణాలు కూడా మెండుగా ఉంటాయి.
- ఇతర డ్రై ఫ్రూట్స్‌తో పోలిస్తే... పిస్తాలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి.

సాధారణంగా ఒక ఔన్సు అంటే (28 గ్రాములు) సుమారు 49 పిస్తా పప్పుల్లో ఉంటే పోషకాలు..

కాలరీలు: 159
కార్బోహైడ్రేట్లు: 8 గ్రా.
ఫైబర్: 3 గ్రా.
ప్రొటీన్: 6 గ్రా.
ఫ్యాట్: 13 గ్రా.(90 శాతం అనుశాటురేటెడ్ ఫ్యాట్స్)
పొటాషియం: 6 శాతం
ఫాస్ఫరస్: 11 శాతం
విటమిన్ బీ6: 28 శాతం
థయామిన్: 21 శాతం
మెగ్నీషియం: 15 శాతం.

పిస్తా తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:

- డ్రై ఫ్రూట్స్ అన్నింట్లోకెల్లా పిస్తాలో క్యాలరీలు ఎక్కువ.

ఇందులోని విటమిన్ బి6 ప్రొటీన్లను జీర్ణం చేసుకోవడంలో బాగా ఉపయోగపడుతుంది.

- రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ పిస్తా బాగా పనిచేస్తుంది.
- రక్తపోటును అదుపులో ఉంచుతుంది.
- ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు కాన్సర్ ముప్పును తగ్గిస్తాయి.
- పిస్తాలోని అధిక ఫైబర్, ప్రొటిన్ కారణంగా కొంచెం తినగానే కడుపు నిండిన భావన కలుగడంతో పాటు తక్షణ శక్తి లభిస్తుంది. దీంతో తక్కువగా తినడం.. తద్వారా బరువు తగ్గడంలోనూ ఇది ఉపయోగపడుతుంది.
- ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విటమిన్ బి6 అధికంగా లభించే ఆహారపదార్థాల్లో పిస్తా ముందు వరుసలో ఉంటుంది. కాబట్టి పిస్తా తినడం వల్ల ఒత్తిడిని అధిగమించవచ్చు.
- ఆరోగ్యానికి మేలు చేసే బాక్టీరియాను పెంపొందిస్తుంది.
- ఇందులో ఉండేది ఎక్కువగా ఆరోగ్యకరమైన కొవ్వే కాబట్టి డైట్‌లో పిస్తాను చేర్చుకోవచ్చు.

వంకాయ కూర ఎక్కువగా తింటున్నారా..

అయితే అందులోని విటమిన్ కె, బీటా కెరోటిన్ వల్ల

ఆహా ఏమి రుచి అనరా మైమరచి.. రోజూ తిన్నా మరీ మోజే తీరనిదీ.. తాజా కూరలలో రాజా ఎవరండీ... ఇంకా చెప్పాలా వంకాయేనండీ.. అవును నిజమే.. మహానుభావులు సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు చెప్పినట్లు కూరగాయలలో వంకాయ నిజంగా కింగే! తెలుగువారి మెనూలో కచ్చితంగా ఉండే కూరగాయ ఇది.

వంకాయలో ఉండే పోషకాలు:
వంకాయల్లో స్వల్పంగా పిండి పదార్థాలు ఉంటాయి.
చక్కెర, పీచు పదార్థాలు పుష్కలం.
ఇక విటమిన్ల విషయానికొస్తే... విటమిన్ బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ కె వంటివి ఉంటాయి.
క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజ లవణాలు వంకాయలో ఉంటాయి.
యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ.
కేలరీలు తక్కువ.
వంకాయ కూర తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:
వంకాయలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.
జీర్ణకోశాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడతాయి.
ఫలితంగా స్థూలకాయాన్ని, గుండెజబ్బులు, రక్తపోటు ముప్పును నివారిస్తాయి.
వంకాయలో గ్లైసెమిక్ ఇండెక్స్ 15. కాబట్టి ఇది డయాబెటిస్ పేషంట్లకు మంచిది.
అంతేకాదు వంకాయలో క్యాలరీలు తక్కువ, పోషకాలు ఎక్కువ ఉంటాయి.
కొవ్వు శాతం తక్కువ.. నీరు ఎక్కువగా ఉంటుంది.
కాబట్టి టైప్ 2 మధుమేహ రోగులు, డైట్ కంట్రోల్ చేస్తోన్న స్థూలకాయులు దీనిని తరచూ తినడం మంచిది.
అదే విధంగా వంకాయ హైబీపీని అదుపు చేస్తుంది.
రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను వంకాయలు తగ్గిస్తాయి.
న్యాసునిన్ క్లోరోజెనిక్ రూపంలో ఉండే ఫైటో న్యూట్రియెంట్లు వంకాయలో పుష్కలంగా ఉంటాయి. తద్వారా ఇవి పలు రకాల క్యాన్సర్ల బారిన పడకుండా కాపాడగలుగుతాయి.
ఫోలేట్, మెగ్నీషియం, పొటాసియం, విటమిన్ బీ1, బీ6, విటమిన్ కె బీటా కెరోటిన్ వంటివి గుండెవ్యాధుల బారిన పడకుండా కాపాడతాయి.
ఉబ్బసాన్ని తగ్గించడంలో కూడా వంకాయ ఎంతో ఉపయోగపడుతుంది.
గమనిక: ఆర్థరైటిస్ ఉన్నవారు తింటే కొన్నిసార్లు కీళ్లనొప్పులు ఎక్కువయ్యే అవకాశం ఉంది. కాబట్టి వాళ్లు కొంచెం తక్కువ తీసుకోవడం మంచిది.

మీరు వాట్సాప్ గ్రూప్ అడ్మినా..! ఇతరుల మెసేజ్‌లను డిలీట్..!

వాట్సాప్ ఫీచర్ ట్రాకర్ ప్రకారం..వాట్సాప్ గ్రూప్‌లోని సదరు యూజర్ షేర్ చేసిన సందేశాలను తొలగించడానికి గ్రూప్ అడ్మిన్‌లను అనుమతించే ఫీచర్‌పై వాట్సాప్ పని చేస్తోందని నివేదించింది. ఇలాంటి మోడరేషన్ పీచర్ టెలిగ్రాం యాప్‌లో అందుబాటులో కలదు. ఈ ఫీచర్‌కు సంబంధించిన విషయాలను వాట్సాప్ ఇంకా పూర్తిగా వెల్లడించలేదు. ఈ ఫీచర్ ఆండ్రాయిడ్, ఐవోఎస్ బీటా వెర్షన్‌లలో వచ్చే అవకాశం ఉందని తెలిపింది.

వాట్సాప్ ఫీచర్ ట్రాకర్ షేర్ చేసిన స్క్రీన్ షాట్ ప్రకారం ...గ్రూప్స్‌లోని సదరు యూజరు పంపిన సందేశాలను అడ్మిన్స్ డిలీట్ చేసే ఫీచర్‌ను ట్విటర్‌లో షేర్ చేసింది. సదరు యూజర్ పంపిన మెసేజ్‌ను గ్రూప్ అడ్మిన్స్ డిలీట్ చేశారనే విషయాన్ని గ్రూప్ సభ్యులకు తెలియజేస్తుందని పేర్కొంది. ప్రస్తుతానికి, గ్రూప్ అడ్మిన్‌లు గ్రూప్‌లోని పాత మెసేజ్‌లను తొలగించగలరా లేదా అనే దానిపై ఎటువంటి సమాచారం లేదు. వినియోగదారులు ప్రస్తుతం వారి స్వంత సందేశాలను పర్సనల్ చాట్‌లో లేదా గ్రూప్స్‌లో ఒక గంట, ఎనిమిది నిమిషాల, 16 సెకన్లలో తొలగించగలరు.

అడ్మిన్స్‌కు ఊరట..!

వాట్సాప్ తీసుకురానున్న ఈ ఫీచర్‌తో అడ్మిన్స్‌కు భారీ ఊరట కలిగే అవకాశం ఉంది. గ్రూప్స్‌లో నకిలీ వార్తలు లేదా హానికరమైన కంటెంట్‌లను అరికట్టడానికి గ్రూప్ అడ్మిన్స్‌కు తోడ్పడనుంది. గతంలో వాట్సాప్ గ్రూప్స్‌లో సదరు యూజర్లు పెట్టే మెసేజ్‌లకు పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మిన్స్‌దేనని ప్రభుత్వం తెలిపింది. దీనిపై బాంబే, మద్రాస్ హైకోర్టులు గ్రూప్ అడ్మిన్స్‌కు ఊరట కల్పించాయి. వాట్సాప్ గ్రూప్‌లో ఇతర సభ్యులు అభ్యంతరకరమైన కంటెంట్‌ను పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్‌ను బాధ్యులుగా చూడలేమని పేర్కొన్నాయి. తే మీకో గుడ్‌న్యూస్..!

షుగర్ పేషెంట్లు గోరు చిక్కుడు కూర తింటే...

ఇందులోని ఆ గుణాల వల్ల...

చాలా మంది గోరు చిక్కుడును ఇష్టంగా తింటారు. ముఖ్యంగా గోరు చిక్కుడు కాయ ఫ్రైలో చారు వేసుకుని తింటే.. ఆ టేస్టే వేరు. కేవలం రుచికి మాత్రమే పరిమితమైపోలేదు మన గోకరకాయ. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు తనలో ఇముడ్చుకుంది కూడా. సాధారణంగా భారత్‌లోని పశ్చిమ, వాయవ్య ప్రాంతాల్లో, పాకిస్తాన్‌లోనూ గోరుచిక్కుడు విరివిగా పండుతుంది.

అమెరికా, మెక్సికో, ఆఫ్రికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో కూడా దీనిని విస్తారంగా పండిస్తారు. కరువు పరిస్థితులను తట్టుకుని మరీ పెరగడం గోరు చిక్కుడుకు ఉన్న లక్షణం. గోరుచిక్కుడును కూరలు తదితర వంటలతో పాటు, గోరుచిక్కుడు జిగురును పలు రకాల ఆహార ఉత్పత్తుల్లో వినియోగిస్తారు.

గోరు చిక్కుడులో ఉండే పోషకాలు
గోరు చిక్కుడులో ప్రొటీన్లు అధికం.
స్వల్పంగా పిండి పదార్థాలు, పీచు పదార్థాలు ఉంటాయి.
విటమిన్ ఎ, విటమిం బి1, బి2, బి3, బి5, బి6, బి9, విటమిన్ సి, విటమిన్ కె వంటివి గోరు చిక్కుడులో ఉంటాయి.
క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలను గోరు చిక్కుడు కలిగి ఉంటుంది.
గోరు చిక్కుడు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు
మధుమేహంతో బాధపడే వారికి గోరు చిక్కుడు వంటలు ఉపయోగకరం. రక్తంలో చక్కెర స్థాయిని ఇది నియంత్రిస్తుంది.
అంతేగాక గోరు చిక్కుళ్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.
అదే విధంగా కాల్షియం, ఫాస్ఫరస్ కలిగి ఉండటం వల్ల ఎముకలకు, కండరాలకు బలాన్నిస్తాయి.
గోరు చిక్కుడులో ఐరన్ ఉంటుంది. కాబట్టి రక్తహీనతను నివారించడంలోనూ ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుంది.
జీర్ణకోశాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యర్థాలను బయటకు పంపే గుణం దీనికి ఉంటుంది.
స్థూలకాయాన్ని అరికట్టడంలోనూ గోరు చిక్కుడు పాత్ర చెప్పుకోదగినదే.
గోరు చిక్కుడులోని హైపోగ్లైసియామిక్ గుణాలు ఒత్తిడిని తగ్గించడంలో తోడ్పడతాయి. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. యాంగ్జైటీని తొలగిస్తుంది.

పంత్ స్టుపిడ్.. డ్రెస్సింగ్ రూమ్ కు రానివ్వొద్దు.. గావస్కర్ నిప్పులు

తాజాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ ఇలానే గావస్కర్ ఆగ్రహానికి గురయ్యాడు.భారత క్రికెట్ బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గావస్కర్ కు ఆట మీద ఉన్న అవగాహన అంతా ఇంతా కాదు. అందుకే 1970ల్లో అరివీర భయంకర వెస్టిండీస్ పేస్ బౌలర్లను హెల్మెట్ లేకుండానే ఎదుర్కొన్నాడు. టెస్టు క్రికెట్ లో పదివేల పరుగులు సాధించిన తొలి బ్యాట్స్ మన్ గానూ చరిత్రలో నిలిచాడు. అలాంటి గావస్కర్ ఆట మీద చేసే విశ్లేషణ అత్యంత కచ్చితంగా ఉంటుంది. స్పిన్నర్ నో బాల్ వేస్తే సన్నీ అసలు సహించడు.. బ్యాట్స్ మన్ పరుగు తీసే సందర్భంలో బ్యాట్ ను క్రీజులో ఆనించకపోతే గావస్కర్ అసలు సహించడు. ముంబై గల్లీ క్రికెటర్లతో పోల్చుతూ తీవ్రంగా అవమానిస్తుంటాడు.ఇక పరిస్థితులకు తగ్గట్లుగా ఎవరైనా ఆడకుంటే గావస్కర్ లోని విమర్శకుడు నిద్ర లేస్తాడు. తాజాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టులో వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ రిషభ్ పంత్ ఇలానే గావస్కర్ ఆగ్రహానికి గురయ్యాడు. పంత్ ను ఏకంగా స్టుపిడ్ అనే అర్థంలో నిందించాడు.ఇంతకూ ఏం జరిగిందంటే..ప్రధాన బ్యాట్స్ మన్ నలుగురు, నైట్ వాచ్ మన్ వికెట్లు కోల్పోయిన టీమ్ ఇండియాను కనీసం ఫాలో ఆన్ నుంచి గట్టెక్కించాల్సిన

బాధ్యత పంత్ పై ఉంది. అప్పటికే అతడు 28 పరుగులతో కుదురుకున్నాడు. ఇలాంటి సమయంలో పంత్ టి20 స్టయిల్ షాట్లు ఆడబోయి ఔటయ్యాడు. బోలాండ్ బౌలింగ్ లో ర్యాంప్ షాట్ కొట్టేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు.గావస్కర్ కు చిక్కాడు..పంత్ ఔటైన తీరు గావస్కర్ లో తీవ్ర ఆగ్రహం తెప్పించింది. దీంతో స్టుపిడ్ షాట్.. స్టుపిడ్ షాట్ అంటూ మండిద్దాడు. "పంత్.. భారత డ్రెస్సింగ్ రూమ్ లోకి వెళ్లొద్దు. ఇతర డ్రెస్సింగ్ రూమ్ కు వెళ్లాలి. భారత ఇన్నింగ్స్ లో అనవసర షాట్లు, రన్నింగ్ పొరపాట్లున్నాయి. క్లిష్ట సమయాల్లో చెత్త షాట్లు ఆడడం ఎందుకు?" అంటూ నిప్పులు చెరిగాడు.అది ధర్మాగ్రహమే..పంత్ పై గావస్కర్ ఆగ్రహంలో ఏమాత్రం తప్పులేదు. దీనికిముందు కూడా అతడు ఇలాంటి షాట్లను ఆడేందుకు చూసినా.. అప్పుడు ఫీల్డర్లు థర్డ్ మ్యాన్ దిశగా లేరు. పంత్ బ్యాటింగ్ తీరు చూశాక.. అక్కడ ఫీల్డర్లను పెట్టారు. దీనిని గమనించి ఆచితూచి ఆడాలి. టెస్టు క్రికెట్ ఆడుతూ అత్యంత దారుణం.

నితీశ్ రెడ్డి..చరిత్రత్మాక సెంచరీ..తెలుగు రాష్ట్రాల నుంచి 4వ వాడు

మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో విశాఖపట్నం కుర్రాడు నితీశ్‌రెడ్డి (105 బ్యాటింగ్) టెస్టు కెరీర్ లో తొలి శతకం కొట్టాడు.రోహిత్ శర్మ విఫలమయ్యాడు.. విరాట్ కోహ్లి రాణించలేకపోయాడు.. రిషభ్ పంత్ బాదలేకపోయాడు.. కానీ, తెలుగు కుర్రాడు మాత్రం దుమ్మురేపాడు.. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్ కు దిగి సెంచరీ కొట్టేశాడు. మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియాతో నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్ లో విశాఖపట్నం కుర్రాడు నితీశ్‌రెడ్డి (105 బ్యాటింగ్) టెస్టు కెరీర్ లో తొలి శతకం కొట్టాడు. మెల్ బోర్న్ టెస్టులో టీమ్ ఇండియాను ఫాలో ఆన్ గట్టెక్కించాడు 21 ఏళ్ల నితీశ్ కుమార్ రెడ్డి. 8వ వికెట్ కు స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి అద్భుత భాగస్వామ్యం అందించాడు. దీంతోపాటు నితీశ్ సెంచరీ కొట్టడంతో భారత జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 9 వికెట్లకు 359 పరుగులు చేసింది. వాస్తవానికి రిషభ్ పంత్ జట్టు స్కోరు 191 పరుగుల వద్ద, రవీంద్ర జడేజా 221 పరుగుల వద్ద ఔటవడంతో టీమ్ ఇండియాకు ఫాలో ఆన్ తప్పదనిపించింది. కానీ, నితీశ్ సుందర్ తో కలిసి ఆ పరిస్థితి తప్పించాడు. 8వ స్థానంలో బ్యాటింగ్ కు దిగి అత్యధిక స్కోరు మాత్రమే కాక సెంచరీ కొట్టిన వాడిగా నిలిచాడు. ప్రస్తుతం భారత్ స్కోర్ 358/9. ఆస్ట్రేలియా కంటే 116 పరుగులు వెనకబడి ఉంది.తెలుగు రాష్ట్రాల నుంచి నాలుగో వాడుతెలుగు

రాష్ట్రాల నుంచి ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ చేసిన నాలుగో బ్యాట్స్ మన్ నితీశ్ కుమార్ రెడ్డి. ఎంఎల్ జైసింహా, వీవీఎస్ లక్ష్మణ్, అజహరుద్దీన్ తర్వాత నితీశ్ మాత్రమే ఈ ఘనత అందుకున్నాడు.హాఫ్ సెంచరీ పుష్ప.. సెంచరీ బాహుబలినితీశ్ కెరీర్ లో తొలి హాఫ్ సెంచరీ కూడా ఈ మ్యాచ్ లోనే. ఆ సందర్భంగా అతడు పుష్ప స్టయిల్ లో 'తగ్గేదేలే' అంటూ బ్యాట్ ను తన గడ్డానికి అడ్డంగా తిప్పాడు. ఇక సెంచరీ పూర్తి కాగానే బాహుబలి స్టయిల్ బ్యాట్ ను గ్రౌండ్ లో ఉంచి..దానికి హెల్మెట్ తగలించాడు. కాగా, 21 ఏళ్ల 216 రోజుల వయసులో సెంచరీతో సచిన్ టెండూల్కర్ (18ఏళ్లు) తర్వాత అత్యంత చిన్న వయసులో మూడంకెల స్కోర్ అందుకున్న బ్యాటర్ గా నిలిచాడు.

కొసమెరుపు: నితీశ్ కోసం అతడి తండ్రి ముత్యాలరెడ్డి విశాఖ పట్టణం నుంచి మెల్ బోర్న్ వచ్చాడు. కుమారుడు సెంచరీ కొడతాడా? లేదా? అని అత్యంత ఉత్కంఠతో చూశాడు. చివరకు అంతా సుఖాంతం కావడంతో ఊపిరిపీల్చుకున్నాడు.

ఆఖర్లో..ఆ రనౌట్‌తో!అంతా తారుమారు

మెల్‌బోర్న్: అంతా బాగుందనుకున్న వేళ.. బ్యాటర్ల అనూహ్య తడబాటు భారత్‌ను కష్టాల్లోకి నెట్టింది. ఓవైపు యశస్వీ జైస్వాల్ (82) సెంచరీ ఖాయమనిపించేలా క్రీజులో కుదురుకున్నాడు. మరోవైపు తన బలహీనతను అధిగమిస్తూ దీటుగా నిలబడిన విరాట్ కోహ్లి (36). వీరిద్దరి ఆటతో బాక్సింగ్ డే టెస్టు రెండో రోజు టీమిండియా ఓ దశలో 153/2తో పటిష్ఠంగా కనిపించింది. కానీ జైస్వాల్ రనౌట్ అంతా మార్చివేసింది. ఒక్కసారిగా ఆసీస్ పోటీలోకి రావడంతో 6 పరుగుల తేడాతో భారత్ మూడు వికెట్లు కోల్పోవాల్సి వచ్చింది. ప్రస్తుతం టీమిండియా శుక్రవారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 164/5 స్కోరు చేసింది. ఇప్పటికే సగం జట్టు పెవిలియన్‌కు చేరగా, భారత్ ఫాలోఆన్ గండం దాటాలంటే మరో 111 పరుగులు చేయాల్సి ఉంది. ఇక భారమంతా క్రీజులో ఉన్న పంత్ (6 బ్యాటింగ్), జడేజా (4)పైనే ఉంది. ఆ తర్వాత నితీశ్, సుందర్ కూడా బ్యాటర్లే కావడం సానుకూలాంశం. అంతకుముందు ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులకు ఆలౌటైంది. స్టీవ్ స్మిత్ (140) వరుసగా రెండో శతకం సాధించగా, కమిన్స్ (49) సహకరించాడు. బుమ్రాకు నాలుగు, జడేజాకు మూడు, ఆకాశ్‌కు రెండు వికెట్లు దక్కాయి.స్మిత్ శతకం: 311/6 ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్‌కు స్మిత్, కెప్టెన్ కమిన్స్ భారీ స్కోరుకు దోహదపడ్డారు. భారత బౌలర్లు ఏ మాత్రం ప్రభావం చూపలేకపోవడంతో ఇద్దరూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలతో స్కోరును పెంచారు. ఈ జోరుతో స్మిత్ కెరీర్‌లో 34వ శతకం పూర్తి చేశాడు. అనంతరం తను మరింత దూకుడుతో ఆడడంతో స్కోరు 400 దాటింది. అయితే ఏడో వికెట్‌కు 112 పరుగులు జోడించాక జడ్డూ ఓవర్‌లో కమిన్స్ వెనుదిరిగాడు. తొలి సెషన్‌లో ఆసీస్ 143 పరుగులు సాధించడం విశేషం. ఆ తర్వాత బ్రేక్ ముగిసిన తొలి రెండు ఓవర్లలోనే ఆసీస్ స్టార్క్ (15), స్మిత్ వికెట్లను కోల్పోయింది. కాసేపటికే చివరి వికెట్ లియోన్ (13)ను బుమ్రా అవుట్ చేయడంతో దాదాపు మూడున్నర గంటల ఆసీస్ పోరాటం ముగిసింది.ఓపెనర్‌గా వచ్చినా.. : జైస్వాల్‌కు జతగా రోహిత్ (3) ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. కానీ అతడు ఈ టెస్టులోనూ నిరాశపర్చాడు. రెండో ఓవర్‌లోనే అతడిని కమిన్స్ వెనక్కి పంపాడు. వన్‌డౌన్‌లో వచ్చిన రాహుల్ (24) తిరిగి జైస్వాల్‌కు జత కలిశాడు. ఇద్దరూ ఆచితూచి ఆడారు. మూడు ఫోర్లతో చక్కగా కుదురుకున్న రాహుల్ టీబ్రేక్‌కు ముందు ఓవర్‌లో కమిన్స్‌కు చిక్కాడు. ఈ సెషన్‌లో 15 ఓవర్లు ఆడిన భారత్ 51/2తో నిలిచింది.జైస్వాల్-విరాట్

అండగా.. : ఆఖరి సెషన్‌లో అధిక భాగం భారత్ ఆధిపత్యం చూపింది. జైస్వాల్-విరాట్ జోడీ ఆసీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ భారత్‌కు ఆశలు కల్పించారు. అలాగే ఆఫ్‌సైడ్ బంతులను వదిలేస్తూ విరాట్ ఈసారి సరైనరీతిలో ఆడాడు. అటు జైస్వాల్ సహజశైలిలో ఆడేస్తూ బౌండరీలు రాబట్టాడు. ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్ బౌలర్లను మార్చినా, ఫీల్డింగ్‌ను మోహరించినా ఫలితం లేకపోయింది.ఆఖరి 20 నిమిషాల్లో..జైస్వాల్-విరాట్ మధ్య మూడో వికెట్‌కు అప్పటికే వంద పరుగులు జత చేరాయి. ఇక ఆట ముగిసేందుకు 20 నిమిషాలే ఉంది. స్కోరు 153/2. వీరి ఆటనుచూస్తే మరో వికెట్ కోల్పోకుండా రోజును ముగిస్తారనిపించింది. కానీ ఇద్దరిమధ్య సమన్వయలోపంతో భారీమూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. 41వ ఓవర్ చివరిబంతికి జైస్వాల్ సింగిల్‌ను ఆశించాడు. ఈ క్రమంలో మిడాన్ వైపు బంతిని ఆడి వేగంగా నాన్‌స్ట్రయిక్ ఎండ్‌వైపు వచ్చాడు. అటు విరాట్ ఇదేమీ గమనించకుండా బంతిని చూస్తూ అక్కడే ఉండిపోయాడు. దీంతో ఇద్దరూ ఒకే వైపునకు చేరడంతో కీపర్ క్యారీ స్ట్రయిక్ ఎండ్ వికెట్లను గిరాటేయడంతో యశస్వీ రనౌటయ్యాడు. దీంతో మూ డో వికెట్‌కు 100 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఏకాగ్రత కోల్పోయిన విరాట్ ఓవర్ వ్యవధిలో మళ్లీ ఆఫ్‌సైడ్ ఆవలి బంతిని ఆడి క్యారీకి క్యాచ్ ఇచ్చాడు. కాసేపటికే నైట్ వాచ్‌మన్ ఆకాశ్ డకౌట్ కావడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో రోజును ముగించింది.కోహ్లీని గేలి చేసిన ఆసీస్ ఫ్యాన్స్ఈ సిరీస్‌లో కోహ్లీకి కలిసి రావడంలేదు. ఆసీస్ అరంగేట్రం ఆటగాడు కాన్‌స్టాసను ఢీకొని విమర్శలపాలైన కోహ్లీని రెండోరోజు ఆటలో ఆసీస్ ఫ్యాన్స్ ఎగతాళి చేశారు. దీంతో అవుటై పెవిలియన్‌కు వెళ్తున్న కోహ్లీ (36 పరుగులు) వెనక్కివచ్చి మరీ తనను గేలిచేసిన వారున్న స్టాండ్‌వైపు ఆగ్రహంగా చూశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది విరాట్‌ను లోపలికి పంపించారు.రెండోరోజు ఆటలో ఓ ఆగంతకుడు మైదానంలోకి రావడం కలకలం రేపింది. భద్రతా సిబ్బంది కళ్లుగప్పి అతడు ముందుగా రోహిత్ వైపు వెళ్లగా అతడు వెంటనే పక్కకు తప్పుకొన్నాడు. దీంతో విరాట్‌ను సమీపించి భుజంపై చేయి వేసి ప్రేక్షకుల వైపు అభివాదం చేస్తూ కనిపించాడు. ఈ సమయంలో విరాట్ ప్రశాంతంగానే ఉండి అతడిని సెక్యూరిటీకి అప్పగించాడు.రెండో స్పిన్నర్‌గా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకోవడాన్ని మాజీ కోచ్ రవిశాస్త్రి ప్రశ్నించాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 52వ ఓవర్ ఇవ్వనేలేదు.

నితీశ్ "తగ్గేదేలే"బ్యాట్ తో "పుష్ప"ను చూపించాడు!

ప్రస్తుతం భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు, భారతీయులు, సినిమా అభిమానులు "పుష్ప-2" ఫీవర్ లో ఉన్నారనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందేప్రస్తుతం భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు, భారతీయులు, సినిమా అభిమానులు "పుష్ప-2" ఫీవర్ లో ఉన్నారనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తెలంగాణ రాజకీయాల్లో అయితే 'పుష్ప' వేడి పీక్స్ కి చేరిందని అంటున్నారు. ఈ సమయంలో.. తాజాగా అంతర్జాతీయ వేదికపై టీమిండియా క్రికెటర్ తన బ్యాట్ తో "పుష్ప"ని చూపించాడు.అవును... 'పుష్ప' మేనియా ఇప్పుడు పీక్స్ కి చేరిందని అంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పుష్ప సినిమాలోనే "తగ్గేదేలే" అంటూ గడ్డం మేనరిజంతో చేసి చూపించారు విరాట్ కోహ్లీ, డేవిడ్ వార్నర్ వంటి స్టార్ క్రికెటర్లు. ఈ నేపథ్యంలో తాజాగా అంతకు మించి అన్నట్లుగా 'పుష్ప' ని చూపించాడు టీమిండియా క్రికెటర్, తెలుగు బిడ్డ నితీశ్ కుమార్ రెడ్డి.ఇందులో భాగంగా... తాజాగా ఆసిస్ తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లో ప్రస్తిద్ధ మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో పుష్ప సెలబ్రేషన్స్ చేశాడు. హాఫ్ సెంచరీ పూర్తైన అనంతరం 'పుష్ప' సిగ్నేచర్ స్టైల్ ని తన బ్యాట్ తో చేసి చూపించాడు. దీంతో ఒక్కసారిగా స్టేడియం దద్దరిల్లిపోయింది! దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది.కాగా... మెల్ బోర్న్ టెస్టులోని భారత్ ఫాలో ఆన్ నుంచి గండం బయటపడింది. దీనికి కారణం టీమిండియా స్టార్ క్రికెటర్ గా అవతరించబోతున్న తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి. బోర్డర్ గవస్కర్ ట్రోఫీతోనే టెస్టు అరంగేట్రం చేసిన నితీశ్... తన తొలి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే పుష్ప మేనరిజం "తగ్గేదేలే" తో సంబరాలు చేసుకున్నాడు.మరోపక్క అతడికి తోడుగా వాషింగ్టన్ సుందర్ కీలక పరుగులు చేశాడు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్ కు విలువైన భాగస్వామ్యాన్ని నిర్మించారు.

మెల్‌బోర్న్‌సెంచరీ వీరుడు నితీష్‌రెడ్డికి ఏసీఏ భారీ నజరానా

అమరావతి : మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్‌లో శనివారం మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డిని ఆంధ్ర క్రికెట్ అసోషి యేషన్ (ఏసీఏ) అభినందిస్తూ నజరానా ప్రకటిం చింది.ఏసీఏ తరుపున రూ.25 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తామని ఏసీఏ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ ప్రకటించారు.త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని వెల్లడించారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో అమరావతిలో స్టేడియాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు . ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని అన్నారు.ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి కష్టాల్లో ఉన్న జట్టును నితీష్‌రెడ్డిఆదుకున్నాడు. సీనియర్లంతా నిరాశపర్చినా ఆసీస్ బౌలర్లను ఆడుకున్నాడు. ఒక సిక్స్, 9 ఫోర్లతో సెంచరీతో కదం తొక్కాడు. ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్ సహకారంతో జట్టు స్కోరును 350 దాటించాడు. 99 రన్స్ వద్ద ఫోర్ కొట్టి టెస్టుల్లో ఘనంగా తొలి సెంచరీ నమోదుచేశాడు.ఈ సందర్భంగా ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి భావోద్వేగానికి లోనయ్యారు. కుమారుడి శతకం చూసిన ఆనందంతో కన్నీరు పెట్టుకున్నారు. ఎనిమిదో స్థానంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్‌రెడ్డి 104 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు

మెల్‌బోర్న్‌లో విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డి సెంచరీ.. అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేష్

అమరావతి : భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్‌లోజరుగుతున్న బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో మూడో రోజు సెంచరీ చేసిన విశాఖ కుర్రాడు పై అభినందనలు వ్యక్తమవుతున్నాయి.భారత్ జట్టు మొదటి ఇన్నింగ్‌లో వికెట్లు పడుతున్న సమయంలో ఓపికగా పిచ్‌పై నిలబడి ఫాస్ట్‌బౌలర్లను సైతం ధాటిగా ఎదుర్కొని సెంచరీ చేయడం పట్ల ఏపీ మంత్రి నారా లోకేష్ ట్విటర్ వేదిక ద్వారా అభినందనలు తెలిపారు.
మెల్‌బోర్న్‌లో వైజాగ్ అబ్బాయి నితీష్ కుమార్ రెడ్డి సెంచరీ చేయడం గర్వంగా ఉందని అన్నారు. ఆసీస్‌పై ఒత్తిడిలో అద్భుతమైన ధైర్యం, పట్టుదల, సంకల్ప శక్తిని ప్రదర్శించి తొలి సెంచరీని సాధించినందుకు మిమ్మల్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు.తన పోరాటాన్ని ఇలానే కొనసాగించాలని సూచించారు. మీరు చేసే ప్రతి పరుగును చూసి ఆనందిస్తామని 2024 సంవత్సరం ముగింపులో తన బ్యాట్‌తో ఆంధ్రప్రదేశ్ గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బ్యాడ్ లైట్.. ముగిసిన మూడోరోజు ఆట.. టీమ్ఇండియా 358/9 బాక్సింగ్ డే టెస్టులో భారత

మెల్‌బోర్న్: బాక్సింగ్ డే టెస్టులో భారత బ్యాట్స్‌మెన్ అద్భుత పోరాటపటిమ కనబర్చారు. 221కే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉన్న జట్టును ఆల్‌రౌండర్లు నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ఆదుకున్నారు. ఫాలోఆన్ గండాన్ని గట్టెక్కించిన ఈ బ్యాటింగ్ ద్వయం జట్టు స్కోరును 350 దాటించారు. ఈ క్రమంలో నితీశ్ కుమార్ టెస్టుల్లో తొలి సెంచరీ నమోదుచేయగా, సుందర్ నాలుగో హాఫ్ సెంచరీ చేశాడు. ఇద్దరూ కలిసి ఎనిమిదో వికెట్‌కు 127 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. అయితే సుందర్ 162 బాల్స్‌లో 50 రన్స్ చేసి నాథన్ బౌలింగ్‌లో క్యాచౌట్‌గా వెనుతిరగడంతో ఈ జోడీ జోరుకు బ్రేకపడింది. అయితే ఆ తర్వాత వచ్చిన బుమ్రా కూడా వెంటనే వెనుతిరగడంతో నితీశ్‌కు సెంచరీ చేసే అవకాశం వస్తుందా అనే టెన్షన్

అందరిలో నిండిపోయింది. అప్పటికే 97 రన్స్ చేసిన నితీశ్.. రెండు పరుగులు చేసి 99కి చేరాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో (ఇన్నింగ్స్ 114.3 ఓవర్) ఫోర్ కొట్టి టెస్టుల్లో తొలి సెంచరీ నమో దుచేశాడు.హాఫ్ సెంచరీ సమయంలో తగ్గేదే లే అన్నట్లు పుష్ప స్టయిల్‌లో సెలబ్రేట్ చేసుకున్న నితీశ్.. సెంచరీని బాహుబలి స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. గాల్లోకి పంచ్ విసుతూ.. మోకాలిపై కూర్చుని బ్యాట్ హ్యాండిల్‌కు హెల్మెట్ పెట్టి భగవంతునికి కృతజ్ఞత తెలిపాడు. ఈ సమయంలో ప్రేక్షకులతోకలిసి మ్యాచ్ చూస్తున్న నితీశ్ తండ్రి ఆనందం వ్యక్తం చేశాడు. కుమారుడి తొలి సెంచరీని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సంతోషంతో కన్నీరుపెట్టారు. ప్రస్తుతం ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.కాగా, నితీశ్ తన తొలి సెంచరీ తర్వాత మరో రెండు పరుగులు జోడించిన తర్వాత.. బ్యాడ్ లైట్ కారణంగా అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. దీంతో గ్రౌండ్ స్టాఫ్ పిచ్‌ను కవర్స్‌తో కప్పేయడంతో మూడో ఆట ముగిసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

షాకింగ్.. బేబీ బంప్‌తో సమంత..

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ చెన్నై సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది.ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు.ఇక సినిమాల విషయానికొస్తే.. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది.

సల్మాన్ ఖాన్ 'సికందర్' టీజర్ రిలీజ్



కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్' జై హెూ సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను వచ్చే ఏడాది ఈద్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ముందు అనుకున్నట్లుగా సల్మాన్ బర్త్‌డే కానుకగా.. డిసెంబర్ 27నే విడుదల చేద్దామని ప్లాన్ చేశారు. కానీ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చనిపోవడంతో టీజర్‌ను వాయిదా వేసి నేడు విడుదల చేశారు. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. రష్మిక మందన్నా కథానాయికగా నటించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటించనున్నట్లు బీటౌన్ సర్కిల్ టాక్. సముద్ర మట్టానికి 33 వేల అడుగుల ఎత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌లో సల్మాన్ ఖాన్‌పై వచ్చే సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రం 200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్.

ఒక్క రూపాయి పారితోషికం తీసుకోకుండా సినిమా చేసిన నటులు వీళ్లే.!

సినిమా నటులు అనగానే కోట్లకు కోట్ల పారితోషికం తీసుకుంటారని వింటూ ఉంటాం. కొందరూ స్టార్ నటులు ఒక సినిమాకు రూ.100 కోట్ల పారితోషికం తీసుకుంటే మరికొందరూ వారి క్రేజ్‌ని బట్టి రూ.100 నుంచి రూ.200 కోట్ల డిమాండ్ చేస్తున్నారు. అయితే భారతీయ ఇండస్ట్రీలో ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోకుండా నటించిన వాళ్లు ఉన్నారు అంటే నమ్ముతారా.! బాలీవుడ్ బిగ్ బీతో పాటు షారుఖ్ ఖాన్ తదితరులు ఒక్క రూపాయి కూడా రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించారు. అయితే నటించిన సినిమాలు ఏంటి అనేది చూసుకుంటే..ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరో అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు బీగ్ బీ అమితాబ్ బచ్చన్. షోలే, జంజీర్, కూలీ, అగ్నిపథ్, సర్కార్, డాన్ వంటి చిత్రాలతో సూపర్ స్టార్‌గా ఎదిగాడు. ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న బిగ్ బీ డబ్బు, రివార్డుల కంటే కళకు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తాడు. అందుకే సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ సినిమాకు ఎలాంటి ఫీజు లేకుండా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా.. విమర్శల ప్రశంసలు అందుకుంది. ఇదే కాకుండా 2021లో వచ్చిన చెహ్రే సినిమాలో కూడా బచ్చన్ ఎటువంటి రెమ్యూనరేషన్ తీసుకోలేదని దర్శకుడు రూమీ జాఫ్రీ వెల్లడించాడు. అంతేగాకుండా ఈ సినిమా షూటింగ్ పోలాండ్‌లో జరిగితే తన ప్రయాణంకు సంబంధించి అలాగే వసతి ఖర్చులను కూడా తానే చూసుకున్నాడని తెలిపాడు.

బిగ్ బీ తర్వాత ఇండియాలో అంత స్టార్‌డమ్ సంపాదించిన ఒకే ఒక వ్యక్తి బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్. ప్రపంచంలో ఉన్న అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నటులలో ఇండియా నుంచి షారుఖ్ కూడా ఒక్కడన్న విషయం తెలిసిందే. షారుఖ్ ఒక్క సినిమాకు దాదాపు రూ.150 కోట్లకు పైగా ఫీజు తీసుకుంటాడని సమాచారం. అయితే షారుఖ్ కూడా అప్పుడప్పుడు డబ్బు, రివార్డుల కంటే కళకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాడు. ఇందులో భాగంగానే చాలా సినిమాలు ఎటువంటి ఫీజు తీసుకోకుండా నటించాడు. ఇక షారుఖ్ ఫ్రీగా నటించిన సినిమాలు చూసుకుంటే.. కమల్ హాసన్ దర్శకత్వంలో వచ్చిన హే రామ్() సినిమాతో పాటు ఆర్.మాధవన్ రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్, భూత్‌నాథ్, క్రేజీ 4, దుల్హా మిల్ గయా వంటి సినిమాలలో ఫ్రీగా నటించాడు.దీపికా పదుకొనేనటి దీపికా పదుకొణే ప్రస్తుతం బాలీవుడ్‌లో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటీమణులలో ఒకరు. రీసెంట్‌గా కల్కి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. అయితే దీపికా నటించిన మొదటి సినిమాకు అసలు పారితోషికం తీసుకోలేదు. షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో ఫరా ఖాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఓం శాంతి ఓం (2007) ఈ సినిమాలో దీపిక పదుకొనే హీరోయిన్‌గా నటించగా.. అర్జున్ రాంపాల్ విలన్ పాత్రలో మెరిశాడు. 2007లో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాకు సంబంధించి దీపికా ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదంటా.. షారూక్‌తో కలిసి పనిచేయడం ఇంత పెద్ద ప్రాజెక్ట్‌లో భాగం కావడం కంటే ఇంకా పెద్ద పారితోషికం ఏముందని రెమ్యూనరేషన్‌ను రిజెక్ట్ చేసింది ఈ భామ.షాహిద్ కపూర్‌బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం హైదర్. షేక్‌స్పియర్ హామ్లెట్ నవళ ఆధారంగా వచ్చిన ఈ సినిమాకు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించగా.. టబు, కేకే మీనన్, ఇర్ఫాన్ ఖాన్, శ్రద్ధా కపూర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించారు. రూ. కోట్లకు పైగా వసూళ్లను రాబట్టడంతో పాటు సూపర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రంకు షాహిద్ అసలు రెమ్యూనరేషన్ తీసుకోకుండా నటించాడు.సల్మాన్ ఖాన్‌బాలీవుడ్ స్టార్ హీరోలలో కండల్ వీరుడు సల్మాన్ ఖాన్ ఒకడు. సల్మాన్ ఖాన్ పారితోషికం తీసుకోకుండా ఒక సినిమాలో నటించాడు. రణబీర్ కపూర్, కత్రినా కైఫ్‌లు జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం అజబ్ ప్రేమ్ కి గజబ్ కహానీ. ఈ సినిమాలో సల్మాన్ అతిథి పాత్రలో మెరిసిన విషయం తెలిసిందే.

ఫ్యాన్‌కి ఉరేసుకుని సుసైడ్ చేసుకున్న రేడియో జాకీ సిమ్రాన్ సింగ్



జమ్మూకి చెందిన ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్, ప్రముఖ రేడియో జాకీ సిమ్రాన్ సింగ్ సుసైడ్ చేసుకుంది. హర్యానా రాష్ట్రం గురుగ్రామ్‌లోని సెక్టార్ 47లో సిమ్రాన్ ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయోన్సర్‌గా రేడియో జాకీగా మంచి సిమ్రాన్‌కి మంచి ఫాలోయింగ్ ఉంది. అయితే సుసైడ్ చేసుకున్న విషయాన్ని స్నేహితురాలు గుర్తించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఇక సంఘటన స్థలంలో ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని పోలీసులు ప్రకటించారు.

అభిమానుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం..

ఆంధ్రప్రదేశ్‌లోని కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుని నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరమర్శించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నాడు. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని మాటిచ్చాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష పార్టీ వైఎస్ఆర్‌సీపీపై విమర్శలు గుప్పించాడు. అయితే పవన్ మీడియాతో సీరియస్‌గా మాట్లాడుతుండగా.. అతని అభిమానులు చేసిన పనికి అసహానం వ్యక్తం చేశాడు.ఎంపీడీఓ దాడి ఘటనపై పవన్ మాట్లాడుతుంటే.. అతని అభిమానులు ఓజీ.. ఓజీ.. ఓజీ.. సీఎం.. సీఎం అని పిలవడం మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన పవన్ కళ్యాన్.. అభిమానులను ఉద్దేశించి.. మీకు ఎక్కడ ఏం స్లోగన్ ఇవ్వాలో కూడా తెలియకపోతే ఎలా అయ్యా.. పక్కకి వెళ్లండి అంటూ అసహ్యించుకున్నాడు.

మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో' తెలుగు ట్రైలర్ రిలీజ్

'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'ఖిలాడీ' 'యశోద', మాలికాపురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం మార్కో మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. 5 రోజుల్లో రూ.50 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సినిమాను తెలుగులో జనవరి 01న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.
ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం.

'పుష్ప 2' నుంచి 'దమ్ముంటే పట్టుకోరా షెకావత్' సాంగ్ రిలీజ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే.ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. అయితే ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'దెబ్బలు పడతాయ్ రో.. దెబదెబ్బలు పడతాయ్ రో.. కిస్ కిస్ కిస్సిక్' సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మూవీలో ఇంటర్వెల్ ముందు వచ్చే దమ్ముంటే పట్టుకోరా షెకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అనే సాంగ్‌ను విడుదల చేసింది. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్‌ను మీరు కూడా చూసేయండి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861